www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 43 ఆదివారం, జూన్ 28, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న
# తెలంగాణ రైజింగ్

**● నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు: ● సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,జూన్ 27 :** తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నా యని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన

మిగతా2లో...

## పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు
# తేడా తెలియదా?

**● బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు**

**● అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జూన్ 27 :** ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో

మిగతా2లో...

## పుంజుకుంటున్న
# నైరుతి రనుతుపవనాలు

**- చురకుగా కదులుతున్నాయన్న వాతావరణ శాఖ**



**హైదరాబాద్,జూన్ 27 :** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడింది. అయితే తాజాగా రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, దీని ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రానున్న ఏడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టంచేసింది.

వాతావరణ కేంద్రం తాజా అంచనాల ప్రకారం.. ఇవాళ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీచేశారు. వీటితోపాటు హనుమకొండ,

మిగతా2లో...



## నేడు పల్స్ పోలియో
# కార్యక్రమం

**చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు**

**హైదరాబాద్,జూన్ 27 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు. అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు

మిగతా2లో...

## 14 నైబర్‌హుడ్ సెంటర్లకు
# ఉచిత రవాణా

**- ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్,జూన్ 27 :** దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ–ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది.

మిగతా2లో...



## గోదావరి వరదలపై
# అప్రమత్తం కండి

**గతానుభవాలతో ముందస్తు నష్టనివారణ చర్యలు**

**పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం పరిశుభ్రంగా ఉండాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు**

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 27 :** గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక

మిగతా2లో...

## అర్హుల ఓట్లు తొలంగించకుండా
# చూసుకోవాలి

**● సర్ కార్యక్రమాన్ని సీరియస్‌గానే తీసుకోవాలి ● బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**రంగారెడ్డి,జూన్ 27 :** కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్‌ఎస్ పార్టీకే మెజారిటీ వస్తదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం,ఎస్‌ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండిప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా

మిగతా2లో...



## ఆర్టీసీ కార్మికుల హామీలను
# నెరవేరుస్తున్నాం

**వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,జూన్ 27 :**
తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి

మిగతా2లో...


## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

**- గుజరాత్‌లో ట్యాక్సీ సేవలు ప్రారంభించిన అమిత్ షా**




**గాంధీనగర్,జూన్ 27 :** రెండేళ్లల్లో 500 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలను ఆయన ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్‌లో డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక న్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్‌లో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్‌పై

మిగతా2లో...



# సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

**ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు**


**న్యూఢిల్లీ,జూన్ 27 :** భారత ప్రధాని మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లారు. శనివారం సాయంత్రం సీషెల్స్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు.. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ఆ యనకు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులోని

మిగతా2లో...

# మరో పేపర్ లీక్ బట్టబయలు

**● మహారాష్ట్రలో 24 గంటలముందే టెట్ పేపర్ లీక్**

**● నేటి టెట్ పరీక్షను రద్దు చేసిన అధికారులు**



**ముంబై,జూన్ 27 :** దేశంలో పరీక్ష పేపర్ల లీకేజీల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా మహారాష్ట్రలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' టెట్ పేపర్.. పరీక్షకు 24 గంటల ముందే లీక్ కావడం కలకలం రేపింది. ఆదివారం జరగాల్సిన ఈ పరీక్షను పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మహారాష్ట్ర పరీక్షల మండలి ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. పరీక్షల ప్రక్రియలో పారదర్శకత, నమ్మకత్వాన్ని కాపాడేం దుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు మండలి స్పష్టం చేసింది. విశ్వసనీయ సమాచా రం ప్రకారం.. థానే రీజియన్ పరిధిలో టెట్ క్వశ్చన్ పేపర్ లీక్ అయినట్లు

మిగతా2లో...

# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

(మొదటి పేజీ తరువాయి)

అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్‌పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్‌పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం , పౌరసత్వ చట్టం1955 ప్రకారమే నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ చట్టం1967 ప్రకారం పాస్‌పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంటుందని గుర్తుచేశారు.

గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్‌పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారం పర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ ప్రక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# పుంజుకుంటున్న నైరుతి రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షసూచన నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీచేసింది. జూలై 2వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొన్నది. ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే నమోదయ్యే సూచనలు ఉన్నాయని వివరించింది. ఇక రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండటంతో ఉక్కపోత నుంచి నగరవాసులకు ఉపశమనం లభించింది. ఇవాళ మధ్యాహ్నం తర్వాత తేలికపాటి జల్లులతో ప్రారంభమై, సాయంత్రం 6 గంటల తర్వాత వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రి వేళ నగరంలో భారీ వర్షం కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

# అర్హుల ఓట్లు తొలగించకుండా చూసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి? ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా . బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది.. రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఓయూ వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే.. పదేళ్ల పాలన సాగింది. ప్రజాసంక్షేమం.. ప్రగతిపథం.. రెండు జోడెడ్లలా ముందుకు సాగాయి. ఇవాళ బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించండి. కేసీఆర్‌కు పదవులు కొత్త కాదు. ఎన్నో పదవులను

# గోదావరి వరదలపై అప్రమత్తం కండి

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై శనివారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గోదావరి వరదల సన్నద్ధతపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశంలోపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశర చేశారు. వరదల వల్ల రహదారులు బ్లాక్ అయ్యే గ్రామాలను గుర్తించాలని సూచించారు. అత్యవసర వైద్యసేవలు, నిత్యావసర వస్తువుల రవాణాకు అడ్డంకులు లేకుండా యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమీక్షకు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏపీఓ రాహుల్, మేయర్ మూడ్ గణెళిశ్, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయన్నారు. 11శాతం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు. గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విలీన ప్రక్రియపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎన్నికల నోడల్ అధికారిగా జేఎల్‌సీ సునీత నియామకం జరిగిందన్నారు. ఏపీ తరహా ఇబ్బందులు రాకుండా విలీన విధివిధానాలను రూపొందించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం. పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబం ధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

# అజిత్ రెడ్డికి మెట్రో అడిషన్ ఎండిగా అదనపు బాధ్యతలు

## - ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్,జూన్ 27 :** సీనియర్ ఐఏఎస్ అధికారి అజిత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొనసాగుతున్న ఆయనను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా తన బాధ్యతలను కొనసాగిస్తూనే హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా కూడా అజిత్ రెడ్డి విధులు నిర్వర్తించనున్నారు. అజిత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి బదిలీ చేసిన విషయం తెలిసిందే. బదిలీ అనంతరం తాజాగా ఆయనకు హైదరాబాద్ మెట్రో రైల్‌లో కీలక అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా.. ప్రస్తుతం హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాతున్నారు. మెట్రో రైల్ ప్రాజెక్టుల నిర్వహణ, విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు పరిపాలనా వ్యవహారాల్లో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నియామకం దోహదపడుతోందని ప్రభుత్వం భావిస్తోంది.

# ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

నియామకాల్లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు. అలాగే ఫాక్స్‌కాన్ సంస్థకు చెందిన ఆపిల్ ఐఫోన్ విభాగంలో 14 మంది మహిళా విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు పల్స్ పోలియో కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయ్యాయి. రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగతా చిన్నారులకూ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జులై 1న అదనంగా మరో రోజు కార్యక్రమం కొనసాగుతుంది. ఇకపోతే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇప్పటికే ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఒక్కరు కూడా మిగిలిపోకుండా బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వేల ద్వారా పోలియో డ్రాప్స్ అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కొత్త కాలనీలు, , గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని, పోలియో రహిత హోదాను ఉమ్మడి రాష్ట్రంలోనే సాధించామని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు.

# 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'వైకల్యం అనేది కేవలం శారీరక లోపమే. మానవత్వంలేని వారే అసలైన దివ్యాంగులు. ఇతరులను అవమానించే అహంకారం కూడా ఒక రకమైన వైకల్యమే. పుట్టుకతో వచ్చిన లోపాలను తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన శిక్షణ, సమాజం సహకారంతో అధిగమించవచ్చు. చూపు, వినికిడి లేకపోయినా హెలెన్ కెల్లర్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు' అని అన్నారు.'దివ్యాంగులను చీదరించకుండా వారికి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. బ్రెయిలీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అనేక మంది దివ్యాంగులు తమ లక్ష్యాలను చేరుకుంటున్నారు. తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక, రవాణా భారాన్ని తగ్గించడానికే ఈ-ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం' అని సీతక్క చెప్పారు. ఈ సందర్భంగా ఐఓసీఎల్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

జనం మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో తనకు లభించిన ఘన స్వాగతంపై ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'అద్భుతమైన సాంస్కృతిక అనుబంధం. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో లభించిన స్వాగతంలో కచ్ డ్యాన్స్ కూడా భాగమైంది. మన ప్రవాస భారతీయులు భారతదేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతులను కాపాడుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం' అని పేర్కొన్నారు.

ఇక, పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన పలు ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. అనంతరం బొటానికల్ గార్డెన్‌కు వెళ్లారు. 194 ఏళ్ల తాబేలును వీక్షించారు. ఆ తర్వాత ప్రవాస భారతీయులతో మోదీ సమావేశం అయ్యారు.

# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లే అధిక శాతం లాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు. ఇప్పటికే 7 లక్షల మంది డ్రైవర్లు ఈ యాప్‌లో భాగస్వాములయ్యారని అన్నారు. సుస్థిర ఆర్థిక భద్రతను సొంతం చేసుకున్నారని అన్నారు. భారత్ ట్యాక్సీలో రేట్లు ఎక్కువగా ఉన్నాయన్న వాదనలను కూడా హోం మంత్రి కొట్టిపారేశారు. ప్రత్యర్థి యాప్‌లు కావాలనే వ్యూహాత్మకంగా తమ ధరలను తగ్గిస్తున్నాయని కూడా హోం మంత్రి ఆరోపించారు. ఈ యాప్‌ను మార్కెట్ నుంచి తప్పించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. 'వాళ్లు ఇలా ఎంతకాలం చేయగలరు? భారత్ ట్యాక్సీ అలసిపోదు, యుద్ధ మైదానాన్ని వీడదు. నిలిచి పోరాడుతుంది. విజయం సాధిస్తుంది' అని అన్నారు. భారత్ ట్యాక్సీ దీర్ఘకాలిక అభివృద్ధికి సారథులు (డ్రైవర్లు), వినియోగదారులే బాధ్యులని అన్నారు. ఇతర కోఆపరేటివ్ సంస్థలు విజయం సాధించిన వైనాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# మరో పేపర్ లీక్ బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం తెల్లవారుజామున పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన భివండీ పోలీసులు ఒక రహస్య స్థావరంపై దాడి చేశారు. అక్కడ కొందరు వ్యక్తులు సీల్డ్ టెట్ క్వశ్చన్ పేపర్ ప్యాకెట్‌కు సంబంధించిన పేజీలను కలిగి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పరీక్షల మండలి అధికారులను పిలిపించి ఆ పేజీలను అసలు ప్రశ్నపత్రంతో సరిపోల్చి చూశారు. అవి లీక్ అయిన ఒరిజినల్ పేపరేనని తేలడంతో భివండీ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు పలువురిని అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,028 కేంద్రా లలో రేపు (ఆదివారం) జరగా ల్సిన ఈ పరీక్ష కోసం సుమారు 4.28 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుని, కేంద్రాలకు బయలుదేరే సమయానికి పేపర్ లీక్ కారణంగా పరీక్ష వాయిదా పడడంతో లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు, ఆందోళనకు గురవుతున్నారు.

# హస్మత్‌పేటలో హైడ్రా భారీ ఆపరేషన్..
# రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి రక్షణ!







**బాలానగర్ జూన్ 28 (పీపుల్స్ న్యూస్)**
మేడ్చల్--మల్కాజగిరి జిల్లా బోయినపల్లి సర్కిల్ బాలానగర్ మండలం హస్మత్‌పేటలో శనివారం హైడ్రా భారీ స్థాయిలో ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టింది. రెవెన్యూ అధికారుల లేఖ ఆధారంగా, వారి సమక్షంలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుంది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి విలువ సుమారు రూ.750 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హస్మత్‌పేట సర్వే నంబర్--01లో మొత్తం 108 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, గతంలోనే దాదాపు 98 ఎకరాలు వివిధ ఆక్రమణలకు గురై నివాసాలు, భవనాల నిర్మాణాలు జరిగిపోయాయి. ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మిగిలిన ప్రభుత్వ భూమిని మాత్రమే రక్షించే లక్ష్యంతో హైడ్రా చర్యలు చేపట్టింది. మిగిలి ఉన్న 10 ఎకరాల భూమిని కూడా ఆక్రమించేందుకు కొందరు కబ్జాదారులు ప్రీకాస్ట్ కాంపౌండ్ గోడలు నిర్మించి, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి, తమ మనుషులతో కాపలా పెట్టి ఆక్రమణకు ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హైడ్రా బృందాలు రంగంలోకి దిగి ప్రీకాస్ట్ గోడలు, తాత్కాలిక షెడ్లను యంత్రాల సహాయంతో పూర్తిగా తొలగించాయి. ఈ ఆపరేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, రెవెన్యూ అధికారులు మొత్తం ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడిన ఈ చర్యతో హస్మత్‌పేటలో హైడ్రా చేపట్టిన ఆపరేషన్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడేవారిపై ఇదొక హెచ్చరికగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

# ఇందిరా మహిళా శక్తితో మహిళల సాధికారతకు మరింత బలం

**- బాలానగర్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ**

**-- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులాలికి చేరవేయడమే లక్ష్యం**



**బాలానగర్ జూన్ 28 (పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి నియోజకవర్గంలోని పరిధిలోని బాలానగర్ (259) డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందనే విషయాన్ని మరోసారి చాటి చెప్పే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాలానగర్ వార్డ్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ ఆదేశాల మేరకు, కూకట్ పల్లి ఏఎంసీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చీరలను పంపిణీ చేశారు. మహిళలు కుటుంబ, సమాజ, రాష్ట్ర అభివృద్ధికి కీలక శక్తిగా నిలుస్తున్నారని, వారి ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం, స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందించడం, మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హురాలికి చేరేలా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. చీరలు అందుకున్న మహిళలు రాష్ట్ర ప్రభుత్వానికి, కార్యక్రమాన్ని నిర్వహించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మహేందర్, కిరణ్ కుమార్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రవి గౌడ్తో పాటు మహిళా నాయకులు రేణుక,సాయిభారతి, సీమ, పద్మావతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల సంక్షేమం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, సామాజిక భద్రత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల స్థాయిలో విస్తృతంగా కొనసాగుతున్నాయని, ప్రతి అర్హ మహిళకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు చీరల పంపిణీ

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం
- మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**బాలానగర్ జూన్ 28 (పీపుల్స్ న్యూస్)**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రకాష్ నగర్ 261వ డివిజన్ పరిధిలో తాతాచారి కాలనీ మున్సిపల్ ప్లే గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరా మహిళా శక్తి' పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు కూకట్పల్లి ఎ-బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా చీరలను పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలను అన్ని రంగాల్లో సాధికారత దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం చేపడుతున్న ప్రతి పథకం వారి జీవితాల్లో వెలుగులు నింపేలా రూపకల్పన చేయబడిందని అన్నారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వంపై తమకు విశ్వాసం మరింత పెరిగిందని, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని పలువురు మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు టోచర్ శ్రీనివాస్ రెడ్డి, సృంజిత్ గౌడ్, నరేష్ ముదిరాజ్, రాకేష్, పర్వేజ్, నరేందర్, సురేష్, కిరణ్, రాణి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతనంగా ఎనిక అయిన ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘం..



**బాలానగర్ జూన్ 28 (పీపుల్స్ న్యూస్)**
నూతనంగా ఎనిక అయిన ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘం అద్యక్షుడు శివ నంద్ మరియు ప్రధాన కార్యదర్శి సి నరేందర్ గారిని శల్వతో శాత్కరించినా కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అశోక్ చారి గారు మరియు టి హరిబాబు, ప్రమోద్ ముదిరాజ్,మధు,నవీన్ పాల్గొన్నారు

# బెజవాడ రాజు - ఏడుసార్లు జైలుకెళ్లినా తీరు మార్చుకోలేదు



**నల్గొండ :**నూరేళ్ళు నీళ్లల్లో నానబెట్టినా కాకి తెల్లబడదు అంటారు. అలాగే కొందరికి ఎన్నిసార్లు మంచి చెప్పినా తమ వంకర బుద్ధి మాత్రం మార్చుకోరు. ఈ తరహాకు చెందినవాడే బెజవాడ రాజు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడుసార్లు జైలుకు వెళ్లి వచ్చినా తన రూట్ మాత్రం మార్చుకోలేదు. అతడి గురించి ఆరా తీయగా తొమ్మిది కేసుల్లో నిందితుడిగా తేలాడు. పదోసారి కూడా అదే తరహా నేరం చేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతడి నేర చిట్టా చూసిన పోలీసులు నీకు ఇదేం బుద్ధిరా నాయనా అంటూ తలలు పట్టుకుంటున్నారు.అరచేతిలో అంతర్జాలం ఉంటే మనిషికి మేధస్సుతో పనిలేదు. ఎంత క్లిష్టమైన పనినైనా ఎలా ఈజీగా చేయాలో చకచకా చెప్పేస్తుంది. దానిని మంచి కోసం ఉపయోగిస్తే సమస్యలేదు. కానీ చెడు కోసం ఉపయోగిస్తేనే అసలుకే ఎసరు వస్తుంది. నల్గొండ జిల్లా కేంద్రంలో ఓ భార్యాభర్తల విషయంలో ఇలాగే జరిగింది. భర్త తప్పు చేస్తుంటే వద్దని వారించాల్సింది పోయి అతనికి అండగా ఉంటూ ఆ భార్య సైతం ఈ నేరంలో పాలుపంచుకుంది.ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి : నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలానికి చెందిన బెజవాడ రాజీవ్ అలియాస్ రాజు ప్రైవేటు ఉద్యోగి. భార్య దుర్గం పావనితో కలిసి నల్గొండలో నివాసం ఉంటున్నాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో రాజు నకిలీ కరెన్సీ నోట్ల తయారీకి తెరలేపాడు. వాటిని ఎలా తయారు చేయాలో యూట్యూబ్‌లో చూసి నేర్చుకున్నాడు. అందుకు కావాల్సిన సామగ్రిని ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి, ఇంట్లోనే నకిలీ కరెన్సీ నోట్లు తయారు చేయడం మొదలుపెట్టాడు. అందుకు భార్య సహకారం కూడా తోడవడంతో ఇద్దరూ కలిసి నకిలీ నోట్లు ఇంట్లోనే తయారుచేసేవారు.పాల వ్యాపారి ఫిర్యాదుతో : నల్గొండ జిల్లా చండూర్ మండలంలోని ఓ మిల్క్ సెంటర్‌లో ఈనెల 12న రాత్రి ఓ వ్యక్తి పాలు కొనుగోలు చేసి రూ.500 నోటు ఇచ్చి వెళ్లిపోయాడు. చీకట్లో లైట్ వెలుతురుకి అది దగదగా మెరిసిపోతుంది. ఆ నోటు నకిలీదని అనుమానం వ్యక్తం చేసిన వ్యాపారి కిరణ్ చండూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. పోలీసులు కూడా నోటు నకిలీదని తేల్చారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దాని వెనుకున్న కథ చూసి ఖంగుతిన్నారు.ఒక్కో నోటునే చలామణి చేస్తూ : ఎంత తెలివైన దొంగైనా ఎక్కడో ఓ చోట తప్పు చేసి దొరికిపోతాడు. ఈ దంపతులు కూడా అలాగే పట్టుబడ్డారు. వారు తయారు చేసిన నకిలీ నోట్లను రద్దీగా ఉండే ప్రాంతాల్లో చెలామణి చేసేవారు. ఒకే నోటు ప్రింట్ తీయడం వల్ల సీరియల్ నంబర్ ఒకటే ఉండేది. ఒకటికంటే ఎక్కువ నోట్లు ఒకేసారి చెలామణి చేస్తే దొరికిపోతామనుకుని, ఒక్కోసారి ఒక్కో నోటు మాత్రమే బయటకు తీసేవారు. చండూరులో పాలప్యాకెట్ కొనుగోలు చేసి నకిలీ నోటు ఇచ్చిన వ్యక్తి ఎవరా అని పోలీసులు ఆరా తీశారు. ఈనెల 15న దంపతులను నల్గొండలోని వారి ఇంట్లోనే అరెస్టు చేశారు. నిందితుల నుంచి నకిలీ కరెన్సీ తయారీ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు"నిందితుడు బెజవాడ రాజును ఏ1గా చేర్చాం. ఇతని భార్య పావని సహకారంతో నకిలీ నోట్ల తయారీ చేస్తున్నారు. వీరు మిర్యాలగూడలోని ఏచూరి గార్డెన్స్? ప్రాంతంలో కంచర్ల టవర్స్?లో నివాసం ఉంటున్నారు. ?ప్రింటర్?, స్కానర్? ద్వారా నకిలీ నోట్లను తయారు చేస్తూ వాటిని నిందితుడు కొంత కాలంగా మార్కెట్లు, ఇతర రద్దీ ప్రదేశాలు, వయోవృద్ధులు ఉండే దుకాణాల్లో చలమాణి చేస్తున్నాడు. ఇతనిపైన గతంలోనూ ఏడు నకిలీ నోట్ల చలమాణి సహా ఒక హత్య, మరో హత్యాయత్నంతో మొత్తం తొమ్మిది కేసులు ఉన్నాయి. షీట్?పైన నోటు కలర్? ప్రింట్ తీసి, దానికి షైనింగ్ వచ్చేలా పెన్నుతో రాస్తారు.

# వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యం



**సిరిసిల్ల, జూన్ 27** : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో టెస్కో, చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల వస్త్ర సేకరణ, నేతన్న పొదుపు పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ, పర్యావరణ, అటవీ శాస్త్ర, సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం పలు ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రూ 300 కోట్ల బాకాయిలు చెల్లించామని అన్నారు. గత ఏడాది కోటి చీరలు ఉత్పత్తి చేయించామని, ఈ ఏడాది మొదటి విడత కింద 3 కోట్లకుపైగా మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చామని, ఇందులో ఇప్పటివరకు 91లక్షల మీటర్ల చీరల బట్ట ఉత్పత్తి చేశారని వెల్లడించారు. గత ఏడాది కోటి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు.

ఆదివారం,
జూన్ 28, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఎన్యూమరేషన్ ఫారాలు ఎక్కడ సర్ ప్రక్రియలో బీఎల్వోలకు ఇంకా అందని పత్రాలు



హైదరాబాద్: ఓటర్ జాబితాలో సవరణల కోసం రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను ప్రారంభించి రెండు రోజులవుతోంది. అయినా హైదరాబాద్ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాల సమస్య తీవ్రంగా వేధిస్తోంది. రాజధానిలోని మూడు జిల్లాల అధికారులు రోజూ నిర్దిష్ట లక్ష్యాల మేరకు చేపట్టాల్సిన సర్ ప్రక్రియ పట్ల ఉదాసీన వైఖరి కనబరుస్తున్నారు. నగరంలో మొత్తం పదివేల పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో దాదాపు 30శాతం ఓటర్లు బూత్ స్థాయి అధికారులు (బీఎల్వో) అందించే ఎన్యూమరేషన పత్రాల కోసం ఎదురుచూడటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇదిలా ఉండగా కొందరు బీఎల్వోలను ఇందిరమ్మ చీరల పంపిణీ కోసం కేటాయించడం వల్ల సర్వేలో కీలకమైన ఎన్యూమరేషన్ పత్రాల సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. ముద్రించేందుకే ఆలస్యమని బుకాయింపు : హైదరాబాద్ జిల్లా పరిధిలో 15 నియోజకవర్గాలుండగా, రంగారెడ్డి జిల్లాలో ఎనిమిది, మేడ్చల్ మల్కాజ్?గిరిలో ఐదు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల ఎన్యూమరేషన్? పత్రాల ముద్రణ పూర్తయిందని అధికారులు చెబుతున్నారు. కానీ, పత్రాలు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరాయా అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. నియోజకవర్గం, పోలింగ్ బూత్‌ల వారీగా ఎన్యూమరేషన్ పత్రాలు ముద్రించాల్సి ఉండటం వల్లే జాప్యం జరుగుతో ందని అధికారులు బదులిస్తున్నారు. పత్రాలు అందని ఆయా ప్రాంతాలివే : ముద్రణ కారణంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోనే ఇంకా దాదాపు వెయ్యికి పైగా బీఎల్వోలకు ఎన్యూమరేషన్ ఫారాలు చేరలేదని సమాచారం. రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు కూడా ఎన్యూమ రేషన్ పత్రాలు అందలేదు. షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి కేవలం మున్సిపాలిటీ ప్రాంతాలకే పత్రాలు చేరాయని తెలిసింది. సర్వే ప్రారంభమైన రెండో రోజుకు రాజేంద్రనగర్‌కు ఫారాలు అందాయి. వీటితో పాటు ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోనూ ఎన్యూమరేషన్ పత్రాల సమస్య వెలుగు చూస్తోంది. వారంలో సవ్యంగా పూర్తయ్యేనా : హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో దాదాపు 10 వేల వరకు పోలింగ్ కేంద్రాలున్నాయి. ఈ మూడు జిల్లాల్లో కలిపి మొత్తం 1.25 కోట్ల మంది దాకా ఓటర్లున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 500 నుంచి 1,500 మంది ఓటర్లుంటారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఒక బీఎల్వో తనకు కేటాయించిన పరిధిలోని అన్ని ఇళ్లు సర్వే చేసి, ఎన్యూమరేషన్ పత్రాలు అందించేందుకు వీలుగా ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు వారికి ఒక వారం గడువు ఇచ్చారు.పదిశాతం పత్రాలు కూడా అందలేదు : సర్ సర్వే చేస్తున్న క్రమంలో ఓటర్ల ఇంటికి తాళం వేసి ఉన్నట్లయి తే, బీఎల్వో మరోసారి వెళ్లి వారికి ఎన్యూమ ేంషన్ పత్రాలు అందించాలన్నది నిబంధన. లేని పక్షంలో ఇంటి లోపలికి పడేయడం, ఇంటి పక్కన ఉండే వారికి అప్పగించడమో చేయాలి. ప్రక్రియ ప్రారంభమైన మొదటి రెండు రోజులు ఎన్యూమరేషన్ పత్రాలను మొక్కుబడిగా పంపిణీ చేశారు. సర్వే చేసిన ఇళ్లలో పదిశాతం కూడా పత్రాలు అందించలేదు. సెలవు రోజులను మినహాయి పత్రాల పంపిణీ కాకపోవచ్చనే సూచనలు కనిపిస్తున్నాయి

## రైతు భరోసా" దరఖాస్తులు ప్రారంభం




హైదరాబాద్ :రైతు భరోసా" దరఖాస్తులు ప్రారంభంఅన్నదా తలకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతిష్టాత్మక రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందాలనుకునే కొత్త రైతులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ క్రమంలోనే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించింది. ఇప్పటికే కొన్ని లక్షల మందికి ఈ పథకం ద్వారా డబ్బులు అందుతుండగా.. కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందినవారు పెట్టుబడి సాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మరి ఎవరు అర్హులు ఎలా అప్లై చేసుకోవాలి చివరి తేదీ? ఎప్పుడు వంటి మరిన్ని వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.సంవత్సరానికి రూ. 12వేలు సాయం: రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు తీసుకొచ్చిన పథకమే ఇది. 2018లో ఈ పథకాన్ని రైతు బంధు పేరుతో ప్రారంభించిగా. ప్రస్తుతం రైతు భరోసా పేరుతో అమల్లో ఉంది. ఈ పథకం ద్వారా అర్హులైన అన్నదాతలకు పెట్టుబడి సాయంగా సంవత్సరానికి ఎకరానికి రూ. 12వేలను రెండు విడతలుగా(వానాకాలం, యాసంగి) అందిస్తోంది. ఇక ఈ పథకం ద్వారా లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. తాజాగా ఈ లబ్ధి పొందే రైతుల జాబితా పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలోనే కొత్తగా పట్టాదారు పాస్?బుక్?లు పొందిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఇక అప్లై చేసుకున్న వారికి ఈ సీజన్? నుంచి డబ్బులను అందించనున్నట్లు సమాచారం.రైతు భరోసా పథకానికి కొత్తగా నమోదు చేసుకునేవారు కేవలం ఆఫ్‌లైన్ ద్వారా మాత్రమే అప్లై చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఆన్‌లైన్ ద్వారా చేసుకునే వెసులుబాటు లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే అర్హులైన రైతులు కావాల్సిన పత్రాలను తీసుకుని తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో అందిచాలని వెల్లడించారు.

## బంగారం పేరిట మోసం కేసు - 'గోల్డ్ మ్యాన్'ను అరెస్ట్ చేసిన పోలీసులు



హైదరాబాద్:తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని నమ్మబలికి రూ. 30 లక్షలు తీసుకున్న ఘటనపై సూర్య భాయ్?ను నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. ఫిబ్రవరి 10న కృష్ణమాచారి, మరో ఇద్దరు వ్యక్తులు పాతబస్తీకి చెందిన పల్లపు సురేశ్ కుమార్ అలియాస్ 'గోల్డ్ మ్యాన్' సూర్య భాయ్‌ను హిమాయత్‌నగర్‌లోని ఓ హోటల్‌లో కలిశారు. ఈ సందర్భంగా తనకు బంగారం వ్యాపారులతో సత్సంబంధాలు ఉన్నాయని, మార్కెట్ ధర కంటే తక్కువకు బంగారం ఇప్పించగలనని సూర్య భాయ్ వారిని నమ్మబలికినట్లు తెలుస్తోంది. మార్కెట్‌లో కిలో బంగారం ధర సుమారు రూ. 1.5 కోట్లు ఉండగా, కేవలం రూ. 1 కోటికే కిలో బంగారం విదేశాల నుండి తీసుకొచ్చి అందిస్తానని చెప్పిన సూర్యభాయ్ మాటలను నమ్మిన బాధితులు పలు దఫాలుగా అతనికి మొత్తం రూ. 30 లక్షలు చెల్లించినట్లు సమాచారం. మరోవైపు ఈ విషయంపై ఫిర్యాదుదారులకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 94, 179 కింద నోటీసు జారీ చేశారు. 3 రోజుల్లోగా జరిగిన లావాదేవీలపై ఆధారాలు సమర్పించాలని కోరారు.

## రేవంత్ రెడ్డి సర్కార్‌కు థ్యాంక్స్ చెప్పిన డొనాల్డ్ ట్రంప్.






హైదరాబాద్:హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న మెయిన్ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ అవెన్యూగా నామకరణం చేస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అమెరికా రాయబారి సెర్గియో గోర్ కలిసి ఇటీవల.. డొనాల్డ్ ట్రంప్ అవెన్యూను ప్రారంభించారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా.. తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. ఈ వ్యవహారంపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్ వేదికగా స్పందించారు. హైదరాబాద్‌లోని ఒక రోడ్డుకు తన పేరు పెట్టడంపై రాష్ట్ర ప్రభుత్వానికి డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లోని హైదరాబాద్‌లో కొత్తగా డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ ఏర్పాటు అయిందని.. ఈ రకమైన గౌరవం దక్కించుకున్న తొలి అమెరికా అధ్యక్షుడిని తానే అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే థాంక్యూ అని ట్రంప్ రాసుకొచ్చారు. అమెరికా 250వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా.. ఈ నెల 23వ తేదీన అమెరికా కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ అవెన్యూగా పేరు పెట్టారు. ఈ క్రమంలోనే శిలాఫలకాన్ని సెర్గియో గోర్, భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమెరికా, భారత్ మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలమైంది అంటూ ఇద్దరు నేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే కేవలం అమెరికా కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టడం మాత్రమే కాదని.. ఇక నుంచి మరిన్ని ఇలాంటి నిర్ణయాలు ఉంటాయని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. గ్లోబల్ ఐటీ హబ్‌గా దూసుకెళ్తున్న హైదరాబాద్ నగరంలో ఉన్న మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీల కార్యాలయాలకు అతి సమీపంలోనే ఈ డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ ఉండటం విశేషం. ఇది వ్యాపారపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో మేలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇది హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయంగా మరింత పెంచడమే కాకుండా.. భవిష్యత్తులో మరిన్ని అమెరికన్ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా సీఎం రేఆకర్షించేందుకు దోహదపడుతుందని నిపుణు వంత్ రెడ్డి.. తొలిసారి ఈ ట్రంప్ అవెన్యూకు ప్రతిపాదనలు చేశారు. ఆ తర్వాత ఢిల్లీలో యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్ షిప్ ఫోరమ్ వార్షిక సదస్సులోనూ గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన వ్యక్తులు, ప్రముఖ కంపెనీల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారికి గౌరవం కల్పించడంతో పాటు.. హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్ వంటి పేర్లను కూడా తెలంగాణ సర్కార్ పరిశీలిస్తోంది.

# ముందుకు 3 అడుగులు చుట్టూ ఒక అడుగే : ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై పరిమితులు




హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ విస్తీర్ణంపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల స్లాబు 750 అడుగులకు మించరాదని గృహ నిర్మాణ శాఖ స్పష్టం చేసింది. ముందు వైపు 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే ముందుకు రావాలని తెలిపింది. ఇంట్లోకి ఎండ, వర్షం రాకుండా అవసరమైతే సజ్జలు నిర్మించుకోవాలని సూచించింది. స్లాబ్ ఎక్కువ వేసి ఖర్చు పెరగడంతో లబ్ధిదారులు అనవసర అప్పులు చేస్తున్నట్లు గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు గృహ నిర్మాణ శాఖ వెల్లడించింది. కొత్త వాటితో పాటు ప్రస్తుతం రూఫ్ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది.ఇందిరమ్మ ఇళ్ల స్లాబు ఇక నుంచి ఇష్టం వచ్చిన సైజులో నిర్మించడానికి వీల్లేదు. స్లాబు ఎంత విస్తీర్ణం ఉండాలో ప్రభుత్వం విధివిధినాలు వెల్లడించింది. స్లాబు 700 అడుగులకు మించరాదని స్పష్టం చేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కాగా, మరో లక్ష ఇళ్లు ఈ సెప్టెంబర్ నాటికి పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండో విడత ఇళ్ల కేటాయింపునకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. 5 లక్షలు మంజూరు చేస్తోంది. అయితే ఖర్చు ఎక్కువవుతోందని కొందరు మధ్యలో నిర్మాణాలు ఆపడం, మరికొందరు ప్రారంభించక పోవడాన్ని గుర్తించిన హౌసింగ్ కార్పొరేషన్ వ్యయంపై అధ్యయనం చేసింది. చాలా మంది స్లాబ్ ఎక్కువ సైజులో నిర్మిస్తున్నట్లు గుర్తించింది. కొంతమంది గోడల కన్నా సుమారు 8 అడుగుల వరకు ముందుకొస్తున్నట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. పెద్ద స్లాబు నిర్మించడం వల్ల ఖర్చు పెరిగి, కొందరు లబ్ధిదారులు అప్పులు చేయాల్సి వచ్చి నిర్మాణాన్ని మధ్యలో నిలిపివేస్తున్నట్లు గుర్తించారు. దానివల్ల పేదలు ఇళ్లు నిర్మాణం కోసం సబ్సిడీ నిధులు ఇచ్చే ప్రధాన లక్ష్యమే దెబ్బతింటోందని ప్రభుత్వం పేర్కొంది.వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని స్లాబ్ విస్తీర్ణంపై పరిమితులు విధించాలని హౌసింగ్ కార్పొరేషన్ కోరడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటి ముందు వైపు గోడల కన్నా 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే స్లాబ్ ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉదాహరణకు 400 చదరపు అడుగుల ఇంటికి 500 అడుగుల వరకు, 600 ఎస్ఎఫ్‌టీ ఇంటికి 750 అడుగుల వరకు మాత్రమే స్లాబు ఉండాలని పరిమితి విధించింది. ఇంటిలో ఎండ, వాన రాకుండా ఉండేందుకు స్లాబు పెంచడానికి బదులుగా తలుపులు, కిటికీల పైన సజ్జలు, సన్‌షేడ్‌లు నిర్మించేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని హౌసింగ్ కార్పొరేషన్ అధికారులకు ప్రభుత్వం తెలపింది.ఎండ రాకుండా ఆర్‌సీసీ స్లాబు పెంచే బదులుగా అవసరమైతే రేకులు వేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని పేర్కొంది. కొత్తగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇప్పుడు బేస్‌మెంట్, రూఫ్ లెవెల్‌లో ఉన్న నిర్మాణాలకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించింది.

## నీళ్ల మంత్రి ఉత్తమ్‌ను కూడా బయట కూర్చోబెట్టేంత సీక్రెట్ ఏముంది




హైదరాబాద్:తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చర్చల వివరాలు ప్రజల ముందు పెట్టాలని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ముగ్గురు సీఎంల మీటింగ్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డిని బయట కూర్చో బెట్టారు. తెలంగాణ నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డిని కూడా బయట కూర్చోబెట్టే అంత సీక్రెట్ ఏముంది దాంట్లో.. ?మన తెలంగాణ ఇంజినీర్లు, మన ఈఎన్సీని కూడా లోపలికి ఎందుకు రానివ్వలే అని ప్రశ్నించారు.మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిగిన చర్చల వివరాలు ప్రజల ముందు పెట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఇంజినీర్లను, నీళ్ల మంత్రిని బయటపెట్టి మీ ముగ్గురు సీక్రెట్‌గా గంట సేపు ఏం మాట్లాడుకున్నరో ఆ వివరాలేం టో తెలంగాణకు జరిగే ప్రయోజనం ఏంది..? తెలంగాణకు మన హక్కులు కాపాడేందుకు మీరు చేసిన కృషి ఏందో చెప్పాలని రాష్ట్ర ప్రజల పక్షాన మేం అడుగుతున్నామన్నారు. తెలంగాణకు ఆర్డీఎస్ ప్రాజెక్టుకు 15.9 టీఎంసీల నీళ్లు రావాలి కానీ రావడం లేదని హరీశ్ రావు అన్నారు. నువ్వు నిన్నటి మీటింగ్‌లో మాకు ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా 15.9 టీఎంసీల నీళ్లు రావాలని కేంద్ర మంత్రిని అడిగావా లేదా రేవంత్ రెడ్డి..? ప్రశ్నించారు.తుంగభద్ర మీద కర్ణాటక కడుతున్న 3 బ్యారేజీల వల్ల తెలంగాణకు నష్టం జరుగుతుందని వాటిని అడ్డుకోవడానికి ఏమైనా స్పష్టమైన హామీ పొందావా..? చెప్పాలన్నారు. తుంగభద్ర మీద బ్యారేజీలు కడుతున్నాం దీనికి మీరు ఎలాంటి అడ్డంకి చెప్పొద్దని కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రటరీ మన ఇరిగేషన్ కార్యదర్శికి లేఖ రాస్తే దానికి మీరు ఏం సమాధానం ఇచ్చారు. ఈ బ్యారేజీలు స్టార్ట్ చేసి సంవత్సరం అవుతున్నా ఇంతవరకి తెలంగాణ ప్రభుత్వం కూడా చెప్పలేదన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో విషాదం.. క్యాన్సర్ బాధిత బాలిక మృతి.




హైదరాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో (శనివారం) తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఇథియోపియా నుంచి క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్న ఓ బాలిక మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయింది. విమాన ప్రయాణ సమయంలో బాలిక ఆరోగ్యం ఒక్కసారిగా విషమించింది. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో విమాన సిబ్బంది అత్యవసర వైద్య సహాయం అందించేందుకు ప్రయత్నించారు. ఈ మేరకు విమానం ల్యాండైన వెంటనే బాలికను శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రికి తరలించారు.అయితే, ఆస్పత్రికి తీసుకెళ్లే లోపే బాలిక మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో విమానాశ్రయంలో విషాద వాతావరణం నెలకొంది. చిన్నారి తల్లిదండ్రుల రోదనలు ఎయిర్‌పోర్టు ఆవరణలోని ప్రయాణికుల హృదయాలను కలిచివేశాయి. బాలిక మృతికి గల కచ్చితమైన కారణాలపై వైద్యులు, సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ ఘటనపై మరిన్ని వివరాలు సేకరిస్తున్న అధికారులు తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారు.

## రేవంత్ రెడ్డిని భవిష్యత్తు తరాలు క్షమించవు.



హైదరాబాద్:చంద్రబాబు మాటలు విని తెలంగాణ నీటి హక్కులు హరిస్తే రేవంత్ రెడ్డిని భవిష్యత్తు తరాలు క్షమించవని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తైతే భద్రాచలం పట్టణం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి తెలంగాణ జలహక్కులు కాపాడాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు చెప్పినట్టు విని తెలంగాణకి రావాల్సిన కృష్ణా, గోదావరి నదీజలాల హక్కులను పోగొట్టుకుంటే భవిష్యత్తు తరాలు క్షమించవు అని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి పువ్వాడ హితవు పలికారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అయితే భద్రాచలం పట్టణం ముంపుకు గురయ్యే అవకాశం ఉందని గతంలో తాను మంత్రిగా ఇదే అంశాన్ని లేవనెత్తానని పువ్వాడ గుర్తు చేశారు. 2028-29 లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి 50 లక్షల క్యూ సెక్యుల నీటిని ఆంధ్ర ప్రాంత ప్రజలకు అంది స్తామని ఏపీ సీఎం చంద్రబాబు అంటు న్నారని. కనీసం భద్రాచలం ముంపు సమస్య మీద సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకున్న దాఖలాలు లేవని కనీసం నష్టంపై మండిపడ్డారు.సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ మానస పుత్రిక..పోలవరం వలన భద్రాచలంలో ముంపు సమస్యపై సమగ్ర సర్వే చేసి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పువ్వాడ డిమాండ్ చేశారు. పోలవరం వల్ల భద్రాచలం ముంపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ మానస పుత్రిక అని ఖమ్మం జిల్లా ప్రజలకు రైతులకు వరప్రదాయని లాంటిదని ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీతారామ ప్రాజెక్టుని కేసీఆర్ రూపకల్పన చేశారన్నారు. నదీజలాల హక్కులు సాధించాలంటే గిరిజన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

# అవును. పెనుకొండ మా జాగీరే.



**పెనుకొండ(అనంతపురం):** 'అభివృద్ధి, సంక్షేమ ం విషయంలో పెనుకొండ మా జాగీరే. మా తాత, మా నాన్న, నేను పుట్టింది ఇక్కడే. ఇది నా జాగీరే' అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉష శ్రీచరణ్ తనపై లేనిపోని ఆరోపణలు చేశారని, 'పెనుకొండ నీ అబ్బ జాగీరా' అని బహిరంగ సభలో ప్రశ్నించారని అన్నారు. ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు. పెనుకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె మాటా ్డారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వమని అన్నారు. అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు.స్త్రపెనుకొండకు సేవచేసే భాగ్యాన్ని సీఎం చంద్రబాబు తనకు ఇచ్చారని, అభివృద్ధిలో తన తండ్రిబాటలో దూసుకుపోతున్నానని అన్నారు. కాబట్టి పెనుకొండ తన జాగీరేనని అన్నారు. నియోజకవర్గంలోని సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఆమె చెక్కులు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నియోజకవర్గంలో 1306 మందికి రూ.13.45 కోట్లు సీఎం సహాయనిధి చెక్కులు ఇచ్చానని తెలిపారు. తాజాగా 121 మందికి రూ.1.15 కోట్లు మంజూరుకావడంతో లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చానని వెల్లడించారు.

# పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికే పదవులు

**అమరావతి:** పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు దక్కుతాయని పవన్? స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారి ఎదుగుదలకు సహాయం చేస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశానికి హాజరైన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనసైనికులకు పలు సూచనలు చేశారు. జనసేవ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుల ఎంపిక గురించి మాట్లాడారు.క్షేత్రస్థాయిలో పనిచేసే వారి వివరాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత అని పవన్ అన్నారు. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారని, అది సరికాదని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్నారనే దాన్ని బేరీజు వేసుకునే ఎంపిక జరిగిందన్నారు. కమిటీలో ఉన్నవారికి




త్వరలోనే విధివిధానాలు అందిస్తామన్నారు.ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలి: క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని పవన్? దృష్టికి తేవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తించాలని, అటువంటి కార్యకర్తలను నాయకత్వం గుర్తించకపోతే ఎలా? అని పవన్ హితవు పలికారు. కార్యకర్త ఎదిగేందుకు మనమంతా సాయం చేయాలని, నిజమైన కార్యకర్తలపై ప్రేమ, అభిమానం చూపించాలన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే వారికి గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు వస్తాయని స్పష్టం చేశారు. జనసేన పార్టీలో 18 వేలమంది సాధక్‌లు ఉన్నారన్నారు. ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలని, లేకుంటే ఎదుగుదల ఉండదని పవన్ తెలిపారు.'కులాలతో రాజకీయాలు చేయను. చేయబోను. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు దక్కుతాయి. అన్ని కులాలను కలుపుకుని వెళ్తేనే మనుగడ సాధించగలం. నేనెప్పుడూ కులాలను రాజకీయాలకు పెట్టుబడి పెట్టను. క్షేత్రస్థాయిలో పనిచేసే వారి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తాం. సమాచారాన్ని పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత. దేశవ్యాప్తంగా ఎస్టీ, ఎస్సీ, బీసీల పేరుతో హాస్టళ్లు ఉండకూడదు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నా. కులాలను కలపడం తప్ప విడగొట్టడం నాకు రాదు.'

# అమరావతిలో వైఎస్సార్సీపీ నేతల పర్యటన అడ్డుకున్న రైతులు ఉద్రిక్తత

**అమరావతి :** వైఎస్సార్సీపీ నేతల అమరావతి పర్యటన ఉద్రిక్తతలకు దారితీసింది. అధికారంలో ఉన్నప్పుడు రాజధానిని పట్టించుకోని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు ఆ ప్రాంతంలో పర్యటనకు పూనుకున్నారు. అమరావతిలో బలవంతంగా భూసమీకరణ, సేకరణ చేస్తున్నారంటూ ఆరోపిస్తున్న ఆ పార్టీ ఆ అంశాన్ని పరిశీలించేందుకు ఓ కమిటీని నియమించింది. ఈ క్రమంలోనే ఇవాళ ఆ కమిటీ రాజధానిలోని పెనుమాక పర్యటనకు బయల్దేరింది. వైఎస్సార్సీపీ నేతల పర్యటనను వ్యతిరేకిస్తూ అమరావతి రైతులు నిరసనకు దిగారు. వైఎస్సార్సీపీ నాయకులు గో బ్యాక్ అంటూ పెనుమాక, కృష్ణాయపాలెంలో ర్యాలీ చేపట్టారు. అధికారంలో ఉన్నప్పుడు రాజధానిని నాశనం చేసిన ఆ పార్టీ నేతలు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని వచ్చారని అన్నదాతలు నిలదీశారు. రాజధాని ప్రాంతంలో అన్నదాతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగా



గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయకులతో ఆ పార్టీ రాజధాని పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిందని పేర్కొంటున్నారు.మరోవైపు రైతులు ఆగ్రహంగా ఉన్నారని, పర్యటన విరమించుకోవాలని పోలీసులు వైఎస్సార్సీపీ నేతలకు సూచించారు. అయినా వినకుండా వారు ముందుకు కదిలారు. వైఎస్సార్సీపీ నేతలు ఉండవల్లి చేరుకోగానే అన్నదాతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కర్షకులను తోసుకుంటూ ముందుకెళ్లేందుకు వారు ప్రయత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఓ వైపు రైతుల నిరసన, మరోవైపు పోలీసుల అడ్డగింతతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసుల సూచనను బేఖాతరు చేసిన ఆ పార్టీ నాయకులు దేవినేని అవినాశ్, లేళ్ల అప్పిరెడ్డి, పేర్ని నాని కర్షకుల్ని రెచ్చగొడుతూ ముందుకు కదిలారు. పోలీసులు పక్కకు తీసుకెళ్లే ప్రయత్నం చేసినా వినకుండా వారితోనే వైఎస్సార్సీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. ఆ పార్టీ నాయకుల తీరుపై రాజధాని రైతులు మండిపడ్డారు. అమరావతిని నాశనం చేసిన వాళ్లకు రాజధానిలో ఏంపని అని నిలదీశారు. అమరావతినే ఏకైక రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు 3 రాజధానులతో మూడు ముక్కలాట ఆడిన జగన్ ఇప్పుడు మావిగన్ అంటూ మరో నాటకం ఆడుతున్నారని ధ్వజమెత్తారు.రాజధానిగా అమరావతిని అంగీకరించిన తర్వాత మాత్రమే ఇక్కడ అడుగు పెట్టాలని రాజధాని రైతులు స్పష్టం చేశారు. అన్నదాతలను తోసుకుంటూ వైఎస్సార్సీపీ నేతలు ముందుకువెళ్లేందుకు ప్రయత్నించగా ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘటనలో కానిస్టేబుల్‌కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. దీనిపై సమాచారం అందుకున్న తుళ్లూరు డీఎస్పీ ఘటనా స్థలానికి చేరుకొని రైతులు, వైఎస్సార్సీపీ నేతల్ని చెరోవైపునకు తీసుకెళ్లారు. పరిస్థితిని అర్థం చేసుకుని పర్యటన ముగించుకుని వెనక్కి వెళ్లాలని ప్రతిపక్ష పార్టీ నేతలకు సూచించి వారిని అక్కడి నుంచి పంపించేశారు. దీంతో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది.

# సీఎం చంద్రబాబు, లోకేశ్ గురించి మాట్లాడితే అంతు చూస్తాం

**అనంతపురం, జూన్ 27:** వైసీపీ హయాంలో వందలకు పైగా కేసులు నమోదయ్యాయని మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేత అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీ రంగయ్యపై నిప్పులు చెరిగారు. ఎస్పీగా ఫకీరప్ప ఉన్న సమయంలో కక్షతో తనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని.. అమరావతి నుంచి ఆదేశాలు వచ్చాయని, తాను నిమిత్తమాత్రుడినే అంటూ ఎస్పీ చెప్పారని తెలిపారు. 420 లాయర్లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. వైసీపీ హయాంలో తాడిపత్రిలో 300 మంది టీడీపీ నేతలపై 180 కేసులు పెట్టారన్నారు.గత ప్రభుత్వంలో తాడిపత్రి మున్సిపాలిటీలో ఏం చేశారో చెప్పాలని జేసీ సవాల్ విసిరారు. తాను మున్సిపల్ చైర్మన్ అయినప్పటి నుంచి 5 రూపాయలకు నీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సోలార్ సిస్టం తీసుకొచ్చామన్నారు. కార్యకర్తలు లేకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు లేరని.. కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలపై చెయ్యి వేస్తే ఊరుకునేది లేదన్నారు. మూడేళ్లు



ఉంటే అంతు చూస్తామని వైసీపీ నాయకులు అంటే ఊరుకుంటామా అంటూ ఫైర్ అయ్యారు. కూటమిలో ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే వైసీపీ నేతలు రంకెలు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ గురించి మాట్లాడితే అంతు చూస్తామని హెచ్చరించారు. వైసీపీ హయాంలో గంజాయి సరఫరా జరిగిందని.. (జూన్ 30) నగరంలోని కోర్టు ఎదుట టెంట్ వేసుకుని నిరసన వ్యక్తం చేస్తా... నాపై పెట్టిన 420 లాయర్లు చెప్పాలి' అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఏపీలో 85 వేల మంది అక్కాచెల్లెమ్మల జీవితాలతో చంద్రబాబు చెలగాటం



**అమరావతి :** గవర్నమెంట్ స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కాచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు వీరిలో చాలామంది ఉన్నారని, ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు.గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున పోరాడుతామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బకాయిపెట్టిన వారి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట మేరకు జీతాలను కూడా పెంచాలని అన్నారు.

# వారి నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ఆలస్యం.. 2027 నాటికి పనులన్నీ పూర్తి

**మార్కాపురం, జూన్ 27:** నాలుగు జిల్లాల తలరాతలు మార్చే ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. (శనివారం) దోర్నాల మండలం గంటావానిపల్లి లో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులు, రైతులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ. నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ, మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు.1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ.900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామని అన్నారు. రూ.300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు.ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు. నక్సలిజంపై పోరాటం చేశానని.. క్లైమోర్ బాంబులు పెడితే వేంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. గత పాలకులు రూ.10 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారని విమర్శించారు. 3,351 వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు రూ.300 కోట్లు జమ చేశామన్నారు. నిర్వాసితుల త్యాగం వృథా కాదని.. అందరికంటే మెరుగైన జీవితం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఈ టర్మ్‌లో రూ.3,900 కోట్ల వ్యయం అవుతోందన్నారు. 2027 నాటికి మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫేజ్-1, ఫేజ్-2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇడుపూరు, గోగులదిన్నే, తోకపల్లి తదితర పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేశామన్నారు. మార్కాపురానికి ప్రత్యేక జిల్లా ఇచ్చామని.. కలెక్టరేట్ కూడా పునరావాస కాలనీ పక్కనే వస్తుందని తెలిపారు. పునరావాస కాలనీ భవిష్యత్తులో ఆదర్శ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతుందని అన్నారు.4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. 23 లక్షల మందికి తాగునీరు అందేలా



వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని సీఎం తెలిపారు. 43.5 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌లకు రూ.120 కోట్ల పరి పాలనా అనుమతి ఇచ్చామని.. రూ.98 కోట్లతో సుంకేసుల పనులను ప్రారంభించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ఆలస్యమైందని విమర్శించారు. పదేళ్ల ముందే ప్రాజెక్టు పూర్తయి ఉంటే రైతుల జీవితాలు మారిపోయేవన్నారు. గొడ్డలి పార్టీ మోసాలు డిజిటల్ మోసాలుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు డ్రామాలు, మోసాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. డిజిటల్ అరెస్ట్ మోసాల తరహాలో వైసీపీ మోసాలు అంటూ దుయ్యబ ప్రభుత్వం సరిగా వినియోగించలేదన్నారు. టన్నెల్-2లో యంత్రం చిక్కుకుపోయినా తొలగించకుండా ప్రారంభోత్సవం చేశారని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టం జరగనివ్వమని.. బాధిత రైతులందరికీ న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో నాలుగు జిల్లాల అభివృద్ధి, భూముల విలువ పెరుగుతుందని చెప్పారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామన్నారు. వెలిగొండ పెండింగ్ బిల్లులన్నీ చెల్లించామని తెలిపారు. మార్కాపురం జిల్లాకు కరువు పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని.. ఈ ప్రాంతంలో హార్టికల్చర్‌కు పెద్దపీట వేస్తామన్నారు. మార్కాపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. హార్టికల్చర్ అభివృద్ధికి రూ.1 లక్ష కోట్ల ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రూ.40 వేల కోట్లు ప్రభుత్వం, రూ.60 వేల కోట్లు ప్రైవేట్ పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లభిస్తాయన్నారు. ఎఫ్‌పీఓల ద్వారా రైతుల ఆదాయం పెంచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రామాయ పట్నం పోర్టు, ఎయిర్‌పోర్ట్‌తో ఎగుమతులకు అవకాశముందని సీఎం అన్నారు. ,మా వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామన్నారు. కులం, మతం ఆధారంగా కాకుండా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు.

# ఇది ముమ్మాటికే అమరావతి రైతులపై రౌడీ మూకల దాడే

**అమరావతి, జూన్ 27:** వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై హోం మంత్రి అనిత స్పందించారు. వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా అని ప్రశ్నించారు. 'మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90% రైతులు రాజధానికి భూములు ఇచ్చినవారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలని వెంటబెట్టుకుని వెళ్లారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతల వెంట వెళ్లినవారిలో ఎంతమంది రౌడీషీటర్‌లు ఉన్నారో డిపార్ట్మెంట్ దగ్గర మొత్తం సమాచారం



ఉందన్నారు. వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. అమరావతి ప్రజల కలల రాజధాని ఈరోజు శరవేగంగా ముందుకు వెళుతోందని అన్నారు.2027 నాటికి అమ రావతి పూర్తి కావాలని అందరం అహర్నిశలూ కష్టపడుతున్నామని హోం మంత్రి వెల్లడించారు. ఆనాడు అమరావతి రాజధాని అని ఒప్పుకొని తర్వాత మూడు రాజధానుల డ్రామాలాడారని విమర్శించారు. మరలా ఇప్పుడు మావిగాన్ అంటూ ఏ ముఖం పెట్టుకొని రాజధానిలో పర్యటిస్తారని ప్రశ్నించారు. అమరావతి పూర్తయితే తమకి మనుగడ కూడా ఉండదని వైసీపీ ఈ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకలతో చేసిన దాడే అని అన్నారు. జరిగిన ఘటనపై అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. అమరావతి రైతులు కడుపు మంటతో ఉన్నారన్నారు.అమరావతి రైతులకు అండగా ఉన్నందుకు గతంలో చంద్రబాబుపై భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ దాడులు చేశారని.. కానీ మేము అలాంటి వాటిని ప్రోత్సహించడం లేదని అనిత అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని. విచారణ కూడా చేస్తామన్నారు. వైసీపీ నేతలను అడ్డుకుంది అమరావతి రైతులేనని.. టీడీపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. ఆనాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన రౌడీలు, గూండాలు నేడు రాజధాని రైతులపై దాడికి వచ్చారన్నారు. వారందరి విజువల్స్ కూడా ఉన్నాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# అమరావతి అక్రమాలు బయటకు రావొద్దని వైసీపీ నాయకులపై దాడులు



**అమరావతి :** అమరావతి అక్రమాలు బయటకు రావొద్దని చంద్రబాబు , లోకేష్ కుట్ర పన్నారని వైసీపీ నాయకులు ఆరోపించారు. అమరావతి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందు కు క్షేత్రస్థాయికి పరిశీలనకు వెళ్లిన వైసీపీ నాయకులపై పోలీసుల సాక్షిగా దాడులకు పాల్పడ్డారని వైసీపీ నాయకులు, మాజీ రు.అధికార పార్టీకి చెందిన టీడీపీ గూండాలే రాళ్లు రువ్వి గాయపరిచారని విమర్శించారు. రైతుల విజ్ఞప్తితోనే జగన్ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారని వివరించారు. రైతుల భూముల్లో మట్టిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దళిత ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ గూండాలు దాడులకు పాల్పడ్డారని , దాడులను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని, లోకేష్ చేతిలో గొడ్డలి పెట్టి చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఎవరెంత రైతుల పక్షాన పోరాడుతామని తెలిపారు. టీడీపీ దాడులను లెక్కచేయబోమని తెలిపారు.

# చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే చర్చల కోసం ఎదురుచూస్తున్నాను

**న్యూ ఢిల్లీ :**ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన (జూన్ 27–29) నిమిత్తం శనివారం సీషెల్స్‌కు బయ లుదేరారు. ఈ పర్యటనలో ఆయన సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడు కలకు హాజరుకానున్నారు. అలాగే సీషెల్స్‌తో భారత్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసేం దుకు ఆ దేశ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ నేపథ్య ంలో సీషెల్స్ బయలుదేరే ముందు మోదీ ప్రకట న విడుదల చేశారు.భారత్‌కు సీషెల్స్ ఒక విలువైన సముద్ర పొరుగు దేశమని ప్రధాని నరే ంద్ర మోదీ కొనియాడారు. 'విజన్ మహాసాగర్', గ్లోబల్ సౌత్ పట్ల భారత్‌కు ఉన్న ఉమ్మడి నిబద్ధతలో సీషెల్స్ ఒక కీలక భాగస్వామి అని తెలిపారు. సీషెల్స్‌తో చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జరగనున్న ద్వైపాక్షిక చర్చల కోసం తాను ఎదురుచూస్తున్నానని వెల్లడించారు. పరస్పర విశ్వాసం, గౌరవం, ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలతో పాతుకు పోయిన భారత్–సీషెల్స్ దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదికి 50 ఏళ్లు పూర్తవు తున్నాయని అన్నారు."హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రత, శ్రేయస్సును పెంపొం దించడానికి భారత్, సీషెల్స్ కలిసికట్టుగా కృషి చేస్తాయి. సీషెల్స్ అధ్యక్షుడు



హెర్మిని ఆహ్వానం మేరకు జూన్ 27–29 తేదీల మధ్య ఆ దేశంలో పర్యటిస్తున్నాను. ఈ సందర్భంగా సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొంటాను. ఈ చారిత్రక అవకాశం రెండు దేశాలను కలిపి ఉంచే బలమైన ప్రజాస్వామ్య విలువలను, పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో సీషెల్స్ అధ్యక్షుడు హెర్మిని భారత్ పర్యటన స్ఫూర్తితో ఇరు దేశాల చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జరగబోయే చర్చల కోసం ఎదురుచూ స్తున్నాను."– నరేంద్ర మోదీ, భారత ప్రధానిప్ర ేవాస భారతీయులను కలవడం కోసం ఎదురు చూస్తున్నాను : మోదీరెండు దేశాల మధ్య సజీవ వారధిగా నిలుస్తున్న సీషెల్స్‌లోని చైతన్యవ ంతమైన ప్రవాస భారతీయులతో మమేకమవ్వ డానికి తాను ఎదురుచూస్తున్నానని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "నా పర్యటన ఇరు దేశాల మధ్య ఉన్న చిరకాల బంధాలను మరింత బలోపేతం చేస్తుంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర సహకారాన్ని పెంపొందిస్తుంది. సురక్షితమైన, శాంతియుత మైన, సుసంపన్నమైన హిందూ మహాసముద్ర ప్రాంతం అనే మన ఉమ్మడి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో చర్చలు జరపడానికి ఎదురుచూస్తున్నాను. రెండు దేశాలు దౌత్య సంబంధాలు 50వ వార్షికోత్సవా న్ని జరుపుకుంటున్న తరుణంలో నేను సీషెల్స్ లో పర్యటిస్తున్నాను. ఈ పర్యటన సందర్భంగా సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించే తొలి భారత ప్రధానిగా నిలిచే గౌరవం నాకు దక్కనుంది. " అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.మోదీకి స్వాగతం పలుకుతూ పోస్టర్లుమరోవైపు తమ దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించనున్న నేపథ్యంలో విక్టోరియా–మహే ప్రాంతంలో సందడి నెలకొంది. అక్కడ ప్రవాస భారతీయులు నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతూ పోస్టర్లను ఏర్పాటు చేశారు. దీంతో సీషెల్స్ రాజధాని నగరం విక్టోరియాలో పండుగ వాతావరణం ఏర్పడింది. కాగా, 2015లో ప్రధాని మోదీ చివరిసారిగా సీషెల్స్‌లో పర్యటించారు. మళ్లీ 11 ఏళ్ల తర్వాత ఆ దేశ పర్యటనకు వెళ్లారు.విదేశాంగ శాఖ కీలక ప్రకటనసీషెల్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ఇరు దేశాధినేతలు రక్షణ, సముద్ర భాగస్వామ్యంపై చర్చలు జరపనున్నట్లు తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా భారత్–సీషెల్స్ పరస్పర సహకారాన్ని పూర్తి స్థాయిలో సమీక్షించడానికి, పరస్పరం ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి హెర్మినితో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని వెల్లడించింది. అలాగే ప్రధాని మోదీ సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొంది. ప్రవాస కూడా మాట్లాడుతారని స్పష్టం చేసింది.

# పరీక్షకు ఒక రోజు ముందే క్వశ్చన్ పేపర్ లీక్.

**థానే(మహారాష్ట్ర), జూన్ 27:** దేశంలో పరీక్ష పేపర్ల లీకేజీల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా మహారాష్ట్రలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్షపేపర్.. పరీక్షకు 24 గంటల ముందే లీక్ కావడం కలకలం రేపింది. ఆదివారం (జూన్ 28) జరగాల్సిన ఈ పరీక్షను పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో తాత్కాలి కంగా వాయిదా వేస్తున్నట్లు మహారాష్ట్ర పరీక్షల మండలి ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. పరీక్షల ప్రక్రియలో పారదర్శకత, నమ్మకత్వాన్ని కాపాడేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు మండలి స్పష్టం చేసింది.విశ్వసనీయ సమాచా రం ప్రకారం.. థానే రీజియన్ పరిధిలో టెట్ క్వశ్చన్ పేపర్ లీక్ అయినట్లు శనివారం తెల్లవా రుజామున పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన భివండీ పోలీసులు ఒక రహస్య స్థావరంపై దాడి చేశారు. అక్కడ కొందరు వ్యక్తులు సీల్డ్ టెట్ క్వశ్చన్ పేపర్ ప్యాకెట్‌కు సంబంధించిన పేజీలను కలిగి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పరీక్షల మండలి అధికారులను




పిలిపించి ఆ పేజీలను అసలు ప్రశ్నపత్రంతో సరిపోల్చి చూశారు. అవి లీక్ అయిన ఒరిజి నల్ పేపరేనని తేలడంతో భివండీ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. 4.28 లక్షల మంది అభ్యర్థుల భవితవ్యంరాష్ట్రవ్యా ప్తంగా 1,028 కేంద్రాలలో(ఆదివారం) జరగా ల్సిన ఈ పరీక్ష కోసం సుమారు 4.28 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుని, కేంద్రాలకు బయలు దేరే సమయానికి పేపర్ లీక్ కారణంగా పరీక్ష వాయిదా పడడంతో లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు, ఆందోళనకు గురవుతున్నారు.

# ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లకు ఉగ్రదాడుల ముప్పు

**ఢిల్లీ:** దేశానికి ఇప్పుడు మరో ఉగ్ర ముప్పు త యారైంది. ఖలిస్తాని ఉగ్ర సంస్థలు దేశానికి ప్రమాదకరంగా మారే అవకాశాలు కనిపిస్తు న్నాయి. ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లలో ఖలిస్తాని ఉగ్రస ంస్థలు దాడులు చేసే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరించింది. రాబోయే రోజుల్లో ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లలోని దేవాల యాలు, ప్రజలు ఎక్కువగా ఉండే రద్దీ ప్రదేశా ల్లో దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా విభాగం తెలిపింది. ప్రధానంగా ఇక్కడి దేవాల యాలు, మత పరమైన ప్రదేశాలు, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ సంస్థలు, రైల్వే స్టేషన్లు, పోలీస్ స్టేషన్లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి.ఈ హెచ్చరికలో నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అలర్ట్ కొనసాగిస్తున్నారు. ఒక అనుమానాస్పద ఈ మెయిల్‌ను అధికారులు అందుకున్నారు. అందు లో ఈ టార్గెట్ల గురించి ప్రస్తావించారు. ఈమెయిల్‌ను అధికారులు సీరియస్‌గా తీసుకు న్నారు. దీనిపై ఢిల్లీ పోలీసులకు, ఉత్తరాఖండ్ పోలీసులకు అధికారులు సమాచారం అందించారు. దీంతో వారు ఆయా ప్రదేశాల్లో




అలర్ట్ ప్రకటించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. నిఘా పెంచారు. అలాగే, ఈమెయిల్ పై విచారణ జరుపుతున్నారు. ఇది ఎక్కడి నుంచి వచ్చింది.. ఇందులో ప్రస్తావించిన అంశాల్లోని నిజానిజాలు ఎంత అని ఆరా తీస్తున్నారు. ఇటీవలే ఉత్తరాఖండ్‌లో నిహంగా సిక్కులకు, పోలీసులకు మధ్య వివాదం తలెత్తింది. ఒక ఘర్షణకు సంబంధించి నలుగు రు నిహంగ్స్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో వారిని విడుదల చేయాలని కోరుతూ నిహంగ్స్ సిక్కులు ఆందోళన చేస్తున్నారు.

# సీసీటీవీలు ఆపి వేల కోట్లు కింది స్థాయి ఉద్యోగులే కాజేయగలరా

**న్యూ ఢిల్లీ :**అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఈ విషయంపై ఆందోళనను వ్యక్తం చేస్తూ ప్రశ్నల వర్షం కురిపించారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ. ఈ వ్యవహారంలో కేవలం కింది స్థాయి ఉద్యోగులు మాత్రమే ఉండే అవకాశం లేదని, పెద్ద వ్యక్తుల ప్రమేయం కూడా ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. సీసీటీవీ కెమెరాలను నిలిపివేసి, అక్రమాలకు పాల్పడడం చిన్న ఉద్యోగుల వల్లే సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'పెద్దల ప్రమేయం ఉందా?''కేవలం కింది స్థాయి ఉద్యోగులు తమంతట తామే సీసీటీవీ కెమెరాలను నిలిపివేసి, వేల కోట్ల రూపాయల విరాళాల్లో అక్రమాలకు పాల్పడగలరా? లేక దీని వెనుక పెద్ద వ్యక్తుల ప్రమేయం కూడా ఉందా?" అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ఈ వ్యవహారా న్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు కాకుండా పారదర్శ కంగా విచారణ జరగాలని, ఇందులో ఎవరు ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె



డిమాండ్ చేశారు. రామమందిరం కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. భక్తులు పరమ భక్తిశ్రద్ధలతో సమర్పించే విరాళాలను దుర్వినియోగం చేయడం అత్యంత ఆందోళనక రమని అన్నారు. సత్యం, ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముడి పట్ల, ఆయనను విశ్వసించే కోట్లాది మంది భక్తుల పట్ల జరిగిన ఈ మోసం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆమె వ్యాఖ్యా నించారు. విరాళాలను దుర్వినియోగం చేయ డం అనేది మత విశ్వాసాన్ని, ధార్మిక భావాలను దెబ్బతీసే అత్యంత తీవ్రమైన చర్య అని పేర్కొన్నారు. పెద్దలపై చర్యలు తీసుకోవాలని కేజ్రీవాల్ డిమాండ్మ రోవైపు ఈ వ్యవహారంపై ఆప్ అధినేత అరవింద్? కేజ్రీవాల్ స్పందిం చారు. ఈ కేసులో కేవలం చిన్నస్థాయి వ్యక్తుల పై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఇందులో ప్రమేయం ఉన్న పెద్దలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు."చిన్న పేర్లను అరెస్ట్ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న పెద్ద తలలపై చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజలకు న్యాయం జరిగిందనే భావన కలుగుతుంది. ఈ విషయంలో ఎన్నో ప్రచారాలు జరుగుతున్నా యి. అసలు నిజం ఏంటో ఎవరికీ తెలియదు. కానీ రాజీనామా చేయడం మాత్రమే సరిపోదు. ఈ దొంగతనంలో ఎవరి ప్రమేయం ఉన్నా వారిపై చర్యలు తీసుకోవాలి. ఇక ఈ విరాళాల దోపిడీకి పాల్పడినవారు యోగి ఆదిత్యనాథ్‌ను కూడా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించే కుట్ర చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మహాపాపంలో యోగి భాగస్వామి కాకూడదు. రాముడి ఆలయాన్ని దోచుకున్నవారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలి" అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.సిట్? విచారణలో కీలక విషయాలుఅయోధ్య రామాలయంలో కోట్లాది రూపాయల స్వామివారి సొమ్మును సిబ్బంది కాజేసిన అంశానికి సంబంధించి సిట్ మధ్యంతర నివేదికలో సంచలన విషయాలు బయటపడ్డాయి. నోట్లు లెక్కించే సిబ్బంది సీసీటీవీలను కవర్ చేయడం, చోరీచేసిన డబ్బును టాయిలెట్లలో దాచటం వంటి దొంగ పనులు దర్యాప్తులో వెలుగుచూశాయి. సిబ్బంది చేతివాటానికి నైతిక బాధ్యత వహించి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధానకార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనామా చేశారు.

# విపత్తుల్లో ప్రాణాలు కాపాడే 'త్రినేత్ర'– అంతర్జాతీయ పోటీకి ఎంపికైన భారత డ్రోన్

**మధ్యప్రదేశ్:**సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేలా మలచడంలో యువత మరో సారి తమ ప్రతిభను చాటింది. మధ్యప్రదేశ్‌లోని మాధవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (ఎంఐటీఎస్)కు చెందిన ద్వితీయ సంవత్స రం విద్యార్థులు కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధార ంగా పనిచేసే ప్రత్యేక డ్రోన్‌ను రూపొం దించారు. వరదలు, భూకంపాలు, తుపాన్లు వంటి విపత్తుల్లో చిక్కుకున్న బాధితులను స్వ యంగా గుర్తించి, వారికి తక్షణమే సహాయ సామగ్రిని చేరవేసే సామర్థ్యం ఈ డ్రోన్‌కు ఉంది. 'త్రినేత్ర'గా పేరు పెట్టిన ఈ డ్రోన్ ఇప్పు డు అమెరికాలో జరిగే అంతర్జాతీయ డ్రోన్ పోటీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించను ంది.తమ అధ్యాపకుడు, సలహాదారు డాక్టర్ యశ్వంత్ సాప్లే మార్గదర్శకత్వంలో విద్యార్థులు కేవలం మూడు నెలల్లో ఈ డ్రోన్‌ను అభివృద్ధి చేశారు. డ్రోన్‌కు అవసరమైన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, కంట్రోల్ సిస్టమ్, ఏఐ మాడ్యూల్, బ్యాటరీ వ్యవస్థతో పాటు ప్రతి విడిభాగాన్ని విద్యార్థులే స్వయంగా రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా 94 బృందాలు పాల్గొంటున్న అమెరికాలోని ప్రతిష్ఠాత్మక 'పోటీకి ఈ డ్రోన్‌ను పంపగా, 'టీమ్ త్రినేత్ర' టాప్–50లో స్థానం



దక్కించుకుని తుది పోటీకి అర్హత సాధించింది. ఫైనల్ పోటీ వచ్చే "ఇది 'ఎక్స్–ఫ్రేమ్' శైలిలో రూపొందించిన క్వాడ్‌కాప్టర్ డ్రోన్. దీని బరువు సుమారు ఆరు కిలోగ్రాములు మాత్రమే. అయితే ఇది తన బరువుకు మించిన లోడ్‌ను మోస్తూ సమర్థంగా ఎగరగలదు. ఇందులో ఏఐ ఆధారిత ఆబ్జెక్ట్ డిటెక్షన్, జియో–ట్యాగ్డ్ లొకేషన్ ట్రాకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను పొందుపరిచాం. ఈ డ్రోన్? విపత్తు ప్రాంతాల్లో బాధితులను గుర్తించడమే కాకుండా, వారి స్థానాన్ని కచ్చితంగా గుర్తించి సహాయక బృందాలకు సమాచారం అందించగలదు." రూ.5 లక్షల సాయంఈ డ్రోన్‌ను రూపొందించా లనే ఆలోచన అమెరికాలో జరిగే అంతర్జాతీయ డ్రోన్ పోటీ నుంచే వచ్చిందని విద్యార్థులు తెలిపారు. అయితే, బడ్జెట్ పెద్ద సమస్యగా మారిందని అన్నారు. పోటీలో పాల్గొనేందుకు మాత్రమే 1,250 డాలర్ల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి వచ్చిందని, అంటే భారత కరెన్సీలో ఇది సుమారు రూ.1.17 లక్షలని తెలిపారు. దాంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అదే సమయంలో వ్యోమ్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు సంతోష్ శర్మ ముందుకొచ్చారని అన్నారు. ఆయన రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు డ్రోన్ నిర్మాణానికి అవసరమైన విడిభాగాల ఖర్చును కూడా భరించారని తెలిపారు. దీంతో సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఈ హైటెక్ డ్రోన్‌ను విజయవంతంగా నిర్మించగలిగారని చెప్పారు. అలాగే డ్రోన్‌లో ఏఐ వ్యవస్థ అభివృద్ధిపై పనిచేసిన విద్యార్థి అంకిత్ గుర్జర్ మాట్లాడుతూ, జెట్సన్ ఓరిన్ ఎన్ఎక్స్ కంప్యూటర్, కెమెరా మాడ్యూల్,౹ూజ8 ఆధారిత విజన్ మోడల్‌ను వినియోగించినట్లు తెలిపారు. ఈ వ్యవస్థ గాలిలో నుంచే బాధితులను, టెంట్లను గుర్తించి, వారి సమీపంలో ట్రాకర్‌ను వదులుతుందని అన్నారు. అనంతరం ఆ స్థానాన్ని ఫీల్డ్ రెస్క్యూ బృందాలు సులభంగా గుర్తించి సహాయక చర్యలు చేపట్టగలవని వివరించారు. డ్రోన్ తయారీ సమయంలో పలు సాంకేతిక సవాళ్లు ఎదురయ్యాయని విద్యార్థులు తెలిపారు. ముఖ్యంగా పేలోడ్ డ్రాపింగ్ వ్యవస్థ, డ్రోన్ స్థిరత్వాన్ని మెరుగుపరచడం బృందానికి పెద్ద పరీక్షగా మారిందని అన్నారు. డ్రోన్ గాలిలో కంపించకుండా ఉండేందుకు కార్బన్ ఫైబర్ భాగాలను వినియోగించారని చెప్పారు. దీంతో బరువు తగ్గడంతో పాటు స్థిరత్వం కూడా పెరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం డ్రోన్ 45 నిమిషాల నుంచి గంట వరకు నిరంతరాయంగా ఎగరగలదని అన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన 6ూ౩ూ బ్యాటరీ దీనికి శక్తినిస్తుందని తెలిపారు.

# నిర్మాణం ఆలస్యమైతే బిల్డర్ ఇల్లు అప్పగించినా పరిహారం చెల్లించాల్సిందే

**న్యూ ఢిల్లీ :**గృహ కొనుగోలుదారుల హక్కులకు సంబంధిం చి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఫ్లాట్ నిర్మాణంలో జాప్యం జరిగినప్పుడు.. దానిని అప్పగించిన తర్వాత కూడా బిల్డర్ నుం చి నష్టపరిహారం కోరే హక్కు కొనుగోలుదా రు లకు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. కేవలం ఫ్లాట్‌ను స్వీకరించినంత మాత్రాన ఆలస్యానికి సంబంధించిన నష్టపరి హారం పొందే హక్కు రద్దు కాదని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ తీర్పు రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల హక్కులను మరింత బలోపేతం చేసింది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ వి మోహనలతో కూడిన ధర్మా సనం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. 2016 లో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కేసును పునర్విచారణకు స్వీకరించింది. "నిర్మాణ జాప్యానికి సంబంధించిన నష్టపరిహారం అనేది ఫ్లాట్ అప్పగించడానికి ముందు కాలానికి వర్తిస్తుంది. కేవలం ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన, ఆ జాప్యానికి పరిహారం కోరే హక్కును కొనుగోలుదారులు కోల్పోరు'' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



కాగా ఢిల్లీకి చెందిన టీకేఏ పద్మనాభన్ అనే వ్యక్తి అభియాన్ కోఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీపై 2005లో దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా ఈ తీర్పు వెలువడింది. ఫ్లాట్ అప్పగింతలో తీవ్ర జాప్యం జరిగిందని ఆయన వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయి ంచారు. అయితే ఒప్పందంలోని ఆర్బిట్రేషన్ క్లాజ్‌ను ప్రాతిపదికగా తీసుకుని కింది కోర్టులు ఈ కేసును మధ్యవర్తిత్వానికి పంపాయి. ఈ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. వినియో గదారుల రక్షణ చట్టం–1986 అనేది ప్రైవేట్ ఆర్బిట్రేషన్ నిబంధనలకు అతీతంగా వినియోగ దారులకు అదనపు రక్షణ కల్పిస్తుందని న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈ కేసును ఏగా పరిష్కరించాలని ద్వారక జిల్లా వినియోగదారుల ఫోరమ్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

# షోయబ్ అక్తర్ సోదరుడి అంత్యక్రియలకు ఉగ్రవాదులు హాజరు.

**పాక్ :** పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ వివాదంలో చిక్కుకున్నాడు. షోయబ్ సోదరుడు షాహిబ్ అక్తర్ అంత్యక్రియలు ఇస్లామాబాద్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి నిషేధిత సంస్థలకు చెందిన ఉగ్రవాదులు హాజరవ్వడం సంచలనంగా మారింది. వారిలో పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సహా లష్కర్ ఎ తయిబాకు చెందిన ఉగ్రవాదులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక రాజకీయ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌లో ఉగ్రవాదులకు, స్థానిక రాజకీయ నాయకులకు, క్రీడాకారులకు మధ్య ఉన్న సంబంధాలు మరోసారి చర్చకు వస్తున్నాయి. ఉగ్రవాదులు బహిరంగంగానే తిరుగుతున్నా అక్కడి ప్రభుత్వం మాత్రం ఉగ్ర సంస్తలతో తమకేం సంబంధం లేదని ప్రకటిస్తూ ఉంటుంది. ఇక, తాజా అంశానికి సంబంధించి షోయబ్ సోదరుడు షాహిబ్ అక్తర్ అంత్యక్రియలకు లష్కర్ ఇ తయిబా డిప్యూటీ చీఫ్ సైపుల్లా కసూరి హాజరయ్యాడు. గత ఏడాది కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి సూత్రధారుల్లో అతడు ఒకడు. ఈ దాడి తర్వాత కూడ సైపుల్లా కసూరి భారత్‌కు పలుమార్లు హెచ్చరికలు జారీ చేశాడు. 26/11 తరహా దాడులు భారత్‌లో మళ్లీ నిర్వహిస్తామని హెచ్చరించాడు. లష్కర్ ఇ తయిబా సంస్థను ఐక్యరాజ్య సమితి ఉగ్రసంస్థగా గుర్తించి, నిషేధించింది. ఈ సంస్థ వ్యవస్తాపకుడు హాఫీజ్ సయీద్ తనయుడు తల్హా సయీద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాడు. అతడు కూడా ఈ సంస్థలో పని చేస్తున్నాడు.

# ఇలాంటి గౌరవం అందుకున్న తొలి అధ్యక్షుడిని నేనే

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని అమె రికన్ కాన్సులేట్ కార్యాలయం పక్కన ఉన్న రహ దారికి తన పేరు పెట్టడంపై అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ మేరకు సామాజిక మాధ్య మం ట్రూత్‌లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన ఫొటోను ఆయ న తన పోస్ట్‌లో పంచుకున్నారు. తన పేరుతో రోడ్డుకు నామకరణం చేయడంపై తెలంగాణ ప్రభుత్వానికి ట్రంప్ కృతజ్ఞతలను తెలిపారు. ఈ విధంగా గౌరవాన్ని అందుకున్న తొలి అమెరికా అధ్యక్షుడిని తానేనని తన పోస్టులో పేర్కొ న్నారు.ఆ రోడ్‌కు ట్రంఎ అవెన్యూగా నామక ేరణం : అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవా న్ని పురస్కరించుకొని ఈ నెల 23న హైదరా బాద్ నగరంలో విందు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని



అమెరికా కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేస్తూ రూపొందించిన ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. అమెరికా టెక్ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు సమపంలోనే ఉన్నాయి. తెలంగాణ, యూఎస్ మధ్య వాణి జ్య, వ్యాపార, పెట్టుబడి సంబంధాలు మరింత బలోపేతం అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం వెల్లడిం చింది.అమెరికాతో ఉన్న ప్రత్యేక బంధానికి గుర్తుగా : డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ ఫలకాన్ని ఇటీవల ఆవిష్కరించిన సందర్భంగా ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరా బాద్, అమెరికాల మధ్య ఉన్నది కేవలం రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న దౌత్య సంబంధం కాదని, ఇది ప్రజలు, కుటుంబాల మధ్య ఏర్పడిన అనుబంధమని తెలిపారు. అమెరికా అనేది మ్యాప్‌లో చూసే ఒక దేశం కాదని, అక్కడ చదువుకుంటున్న మన పిల్లలు, జాబ్? చేస్తున్న బంధువులు, స్టార్టప్‌లు పెడుతున్న యువత రూపంలో అమెరికా ప్రతి తెలుగు ఇంట్లో భాగమైందని తెలిపారు.అక్కడ వేగంగా విస్తరిస్తున్న భాషగా తెలుగు నిలవడం గర్వకారణమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ సమిట్ 2025'లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా అమెరికాతో ఉన్న ప్రత్యేక బంధానికి గుర్తుగా ఇక్కడి యూఎస్ కాన్సులేట్ సమీపంలోని ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని నిర్ణయించామని భట్టి విక్రమార్క తెలిపారు. దక్కన్ సంస్కృతి ఉట్టిపడేలా నిర్మించిన యూఎస్ కాన్సులేట్ కొత్త భవనం సాంస్కృతిక దౌత్యానికి ప్రతీకగా నిలుస్తోందని అభివర్ణించారు.అమెరికా ఫస్ట్ అంటే ఒంటరిగా ఎదగడం కాదు :క్రమంలో ఇక్కడి ప్రతిభ స్వే చ్ఛగా అమెరికాకు చేరేలా కాన్సులేట్ కృషి చేస్తు ంది అని లారా విలియమ్స్ హామీ ఇచ్చారు

# ప్రజల్లో ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందా..?

దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీస్ అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేక పోతారు. శవాన్నా మాయం చేసినా గుర్తించలేక పోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేక పోతారు. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయకృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెలదాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది. జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేక పోయారు. నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజాం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కల కోసం అంటూ మాట్లాడే వారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తని కోల్పోయారు. ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్ లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణణ వ్యవహారం గురంచి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ది కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది ప ఎద్దగా ప్రభావం చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాయకృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్ని తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న. వియజవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయి కృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె సాయి కృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయడని తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ధృవీకరించినట్లు తెలస్తోంది. సిఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్ళెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్‌తో కృష్ణలంక, మాచవరం పోలీసు స్టేషన్లో తీసుకొని వచ్చారని.. కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాకా సిఐ నాగరాజు తన కోడుకుని చంపేస్తాం దండ రెడీ చేసుకో అన్నారని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సిఐ నాగరాజు సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచలేదని.. సాయి కృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సిఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయి కృష్ణ చనిపోయాడని.. లాకప్ లో సాయి కృష్ణను కొట్టినప్పుడు అరుపులు కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది. తన కొడుకుని తనతో పంపమని అడిగితే.. తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది.

దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని.. సాయి కృష్ణ చనిపోయాడనే విషయం ఇబ్బందవుతుందని తన కుమారుడు శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయి కృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది. విజయలక్ష్మీ ఫిర్యాదు ఆధారంగా సిఐ నాగరాజుపై అక్రమంగా నిర్బంధించడం, ఆధారాలు ధ్వంసం చేయడం,హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్ చెందాడంటూ కోర్టుకు నివేదించారు. ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తరువాత మృతదేహాన్ని సీఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది. నిజంగా ఇంత జరిగినా సిఎం చంద్రాబు పెద్దగా స్పందించలేదు.

సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే, కేసులు పెట్టి బొక్కలో తోయాలి.

కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగులబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు. ఇంత జరుగుతున్నా, పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్లు మూతలు పడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నరో కూటమి పెద్దలు చెప్పాలి. ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

## సీషెల్స్ పర్యటనలో వృద్ధ తాబేలును చూడనున్న మోడీ



**న్యూఢిల్లీ,జూన్27:** హిందూ మహాసముద్ర ద్వీపం సీషెల్స్‌లో వచ్చే వారం ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ పర్యటన వేళ ఆయన అక్కడ నేషనల్ బోటానికల్ గార్డెన్స్‌ను సందర్శించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన అక్కడ ఓ వృక్షాన్ని నాటనున్నారు. భారత్, సీషెల్స్ మధ్య 50 ఏళ్ల దౌత్య బంధానికి ప్రతీకగా ప్రధాని మోదీ ఈ పర్యటన చేపట్టనున్నారు. సీషెల్స్ జాతీయ దినోత్సవ సంబరాల్లో మోదీ గౌరవ అతిథిగా పాల్గొంటారు. ఇక ప్రపంచంలో ప్రాణాలతో ఉన్న అతి వృద్ధ జంతువును కూడా ప్రధాని మోదీ దర్శించుకోనున్నారు. 1832లో పుట్టిన తాబేలును ఆయన వీక్షించనున్నారు. ఆ తాబేలు పేరు జోనాథన్. ఇప్పుడు అది సుమారు 194 ఏళ్లు ఉంటుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అంచనా వేసింది. సుమారు రెండు శతాబ్దాలకు చేరుకున్న ఆ జంతువు ఎన్నో చరిత్రాత్మక సందర్భాలకు సాక్షీగా నిలిచింది. వయసు మీరినా ఆ తాబేలు మాత్రం ఆరోగ్యకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వెటరర్నీ డాక్టర్లు దాని ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు. అయితే వయసు రీత్యా ఆ తాబేలుకు కంటి చూపు మందగించింది. వాసన గుర్తుపట్టే గుణాన్ని కూడా కొంత కోల్పోయినట్లు తెలుస్తోంది.

## ఆదానీ లంచం కేసులో ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

**• కేసు ఉపసహంరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం**

**న్యూయార్క్,జూన్27:** బిలియనీర్ గౌతమ్ అదానీ పై నమోదైన హై-ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతోపాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేసేందుకు ఫెడరల్ జడ్జి నిరాకరించారు. ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌ను కోర్టు ఆదేశించింది. బ్రూక్లిన్ లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా, ఎలాంటి బలమైన కారణాలు లేకుండా ఉందంటూ ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదికను జూలై 13 లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు.



భారత్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరపు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం నుంచి పూర్తి వివరణ కావాలని న్యాయమూర్తి స్పష్టంచేశారు. ఈ క్రిమినల్ కేసు ప్రక్రియ ఇలా ఉండగా.. దీనికి సమాంతరంగా నడుస్తున్న సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల మేర సివిల్ సెటిల్‌మెంట్ కింద చెల్లించే ప్రతిపాదనలు కోర్టు అనుమతి కోసం వేచి ఉన్నాయి. ఇవి కాకుండా ఇరాన్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ దిగుమతులకు సంబంధించి అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణల పరిష్కారానికిగాను అదానీ ఎంటర్‌ప్రైజెస్ అమెరికా ట్రెజరీకి 275 మిలియన్ డాలర్లు చెల్లించడానికి ఒప్పుకుంది.

## వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు ట్రంప్




**ధృవీకరించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో**

**భారత్ -యూఎస్ బంధం బలోపేతం అంటూ కితాబు**

వాషింగ్టన్,జూన్27: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు అద్భుతమంటూ కొనియాడారు. అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఖరారు చేయడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను భారత్‌కు వెళ్తానని పేర్కొన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రంప్ మొదటి భారత పర్యటన ఇదే కానుంది. అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అని.. ప్రధాని నరేంద్ర మోదీ-ట్రంప్ మధ్య మంచి అనుబంధం ఉందని మార్కో రూబియో తెలిపారు. దౌత్యపరంగా వారి బంధం చాలా ఉపయోగకరమన్నారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో వాణిజ్య ఒప్పందం గురించి మోదీ-ట్రంప్ చర్చించారని రూబియో వెల్లడించారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఇంధన సరఫరాను పెంచడానికి భారత్-అమెరికా కలిసికట్టుగా పనిచేస్తున్నాయన్నారు. చమురు శుద్ధి చేయగల సామర్థ్యం ఉన్న కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై రూబియో ప్రశంసలు కురిపించారు. తాను ఆయనకు అభిమానినని తెలిపారు. ప్రపంచ వేదికపై భారతదేశ స్థాయిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మోదీ భారత్‌ను ఒక ప్రపంచ శక్తిగా మార్చారని కొనియాడారు. భారత్-అమెరికా బంధం ప్రస్తుతం ఎంతో బలంగా ఉందని మార్కో రుబియో పేర్కొన్నారు. వైట్ హౌస్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రుబియో మాట్లాడారు. 'వచ్చే ఏడాది ప్రారంభంలో అధ్యక్షుడు ట్రంప్, భారత్ పర్యటనకు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. అదే మా లక్ష్యం' అని చెప్పారు. అలాగే, అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక బంధాలను మరింత బలోపేతం చేస్తోందని వ్యాఖ్యానించారు. లాగే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని కూడా రుబియో తెలిపారు . ఈ ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల భారత్-అమెరికా ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే క్వాడ్ దేశాల నేతల సమావేశం కూడా త్వరలో నిర్వహించాలని అమెరికా ఎదురుచూస్తోందని చెప్పారు.

## హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ



**•భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌తో ట్రంప్ వెల్లడి**

**వాషింగ్టన్,జూన్27:** భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేశారు. ఆ ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆవిష్కరించారు.మెరికాకు చెందిన కీలక టెక్ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు దగ్గర్లోనే ఉన్నాయి. ఈ పేరు మార్పును తెలంగాణ ప్రభుత్వం భారత్-అమెరికా సంబంధాలకు గుర్తింపుగా, అలాగే హైదరాబాద్ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో తీసుకున్న ప్రతీకాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ధన్యవాదాలు తెలియజేశారు.

# శని త్రయోదశి రోజు ఈ దానాలు చేస్తే గ్రహదోషాలు తొలగుతాయట!

తెలుగు పంచాంగం ప్రకారం ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి తిథులు చాలా విశిష్టమైనవి. ముఖ్యంగా త్రయోదశి తిథి రోజు వచ్చే మహా ప్రదోషంలో చేసే శివారాధన వల్ల పాప పరిహారం, కష్టనివారణ, మనోభీష్ట సిద్ధి కలుగుతుందని శివపురాణంలో వివరించి ఉంది. ఇక శనివారం త్రయోదశి కలిసి వచ్చిన రోజును శని త్రయోదశిగా వ్యవహరిస్తారు. ఈ పవిత్రమైన రోజున శనిభగవానుని ఆరాధించడం వల్ల ఏలినాటి శని, అర్ధాష్టమ, అష్టమ శని వంటి దోషాలు తొలగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

శని త్రయోదశి అంటే?

శనివారం నాడు త్రయోదశి తిథి కలిసి వస్తే దానిని శని త్రయోదశి అంటారు. శనీశ్వరుని అనుగ్రహం కోసం, ఏలిననాటి శని, అర్ధాష్టమ శని దోషాలు తొలగిపోవడానికి ఇది అత్యంత పవిత్రమైన, విశిష్టమైన రోజుగా హిందూ సనాతన ధర్మంలో పరిగణిస్తారు.

శని త్రయోదశి ఎప్పుడు?

జూన్ 27, శనివారం త్రయోదశి తిథి కలిసి వచ్చినందున ఈ రోజునే శని త్రయోదశిగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు ఎవరు?సూర్యభగవానుడు, ఛాయాదేవి సంతానమే శనిదేవుడు. అందుకే ఆయనను సూర్యపుత్రుడనీ, ఛాయాసుతుడనీ అంటారు. నవగ్రహాల్లో అత్యంత ప్రభావవంతమైన గ్రహం శని గ్రహం. సాధారణంగా శని పేరు చెప్పగానే భయపడిపోతుంటారు కానీ నిజానికి శని న్యాయదేవత! మన పూర్వజన్మల కర్మఫలాన్ని అనుసరించి సుఖదుఃఖాలు ప్రసాదించే శనిదేవుని అనుగ్రహంతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఎందరో ఉన్నారు.

కర్మ ఎవరినీ విడిచి పెట్టదు!

మనం చేసిన మంచికైనా, చెడుకైన ఫలితం అనుభవించి తీరాల్సిందే! ఈ ఫలాన్ని అందజేసేది శనీశ్వరుడు. ఈ బాధ్యతలను శనీశ్వరుడికి పరమేశ్వరుడు అప్పగించాడు. అందుకే ఆయనను కర్మ ఫలదాత అంటారు. శివునికి ఇష్టమైనది 'త్రయోదశి' కాగా, శనివారం 'శనీశ్వరుడికి' ఇష్టమైనది. అందువల్ల ఈ రెండు కలిసివచ్చిన శని త్రయోదశి రోజున శివుడిని, శనిదేవుని పూజించడం వల్ల రెట్టింపు ఎఉంటాయని పురాణాలు చెబుతున్నాయి.

శని త్రయోదశి ఆచరించాల్సిన విధివిధానాలు



శని త్రయోదశి రోజు సూర్యోదయం తోనే నిద్ర లేచి తలారా స్నానం చేసి, నిత్య పూజ పూర్తి చేసుకోవాలి. ఆలయంలో శని పూజ పూర్తయ్యే వరకు ఉపవాస దీక్ష చేపట్టాలి. ఇంట్లో పూజ పూర్తయ్యాక నవగ్రహాలున్న ఆలయానికి వెళ్లాలి. ఈ ఆలయం శివాలయమైతే మరీ మంచిది.

శనిదేవుని పూజ ఇలా చేయాలి!

ముందుగా గణపతిని దర్శించాలి. అనంతరం ఆలయ అర్చకునికి గోత్రనామాలు చెప్పి శనిదేవుని నువ్వుల నూనెతో అభిషేకం జరిపించాలి. శని భగవానునికి నల్లని వస్త్రం సమర్పించాలి. అక్షింతలు బదులు నల్ల నువ్వులతో శని అష్టోత్తరం చేయించుకోవాలి. ఒక మట్టి ప్రమిదలో నువ్వుల నూనె పోసి, నల్లని వస్త్రంతో ఒత్తులు తయారు చేసి ఆ వత్తులతో దీపారాధన చేయాలి. ఒక తమలపాకులో బెల్లం ఉంచి శనికి నైవేద్యంగా సమర్పించాలి. కొబ్బరికాయ కొట్టి, హారతి ఇచ్చి నమస్కరించుకోవాలి. అనంతరం నవగ్రహాలకు సవ్యదిశలో 9 ప్రదక్షిణాలు, అపసవ్య దిశలో 2 ప్రదక్షిణాలు చేయాలి.

ఈ దానాలు ఇవ్వడం మంచిది!

శని త్రయోదశి రోజు శివాలయంలో అర్చకునికి నల్లని వస్త్రం, నువ్వులు, దక్షిణ తాంబూలం ఇచ్చి నమస్కరించుకోవాలి. ఈ రోజు ఆలయంలో అన్నదానం నిర్వహించడం వల్ల సకల గ్రహ దోషాలు తొలగుతాయని శాస్త్రం చెబుతోంది. శివ దర్శనంసాధరణంగా నవగ్రహాలకు ప్రదక్షిణాలు చేస్తే కాళ్లు కడుక్కోవాల్సిన అవసరం లేదు కానీ శని త్రయోదశి వంటి ప్రత్యేక రోజుల్లో బ్రాహ్మణులకు దానాలు సమర్పించినప్పుడు మాత్రం కాళ్లు కడుక్కొని శివుని దర్శించడం వల్ల శని దోషాలు పూర్తిగా తొలగుతాయి.

ఈ నియమాలు తప్పనిసరి!

ఆలయంలో ఇలా శనిగ్రహ పూజ పూర్తయ్యాక ఇంటికి వచ్చి ఉపవాసాన్ని విరమించవచ్చు. ప్రత్యేకించి ఏలినాటి శని దోషాలు తొలగడం కోసం శనికి తైలాభిషేకం, దానాలు చేసిన వారు ఈ రోజు ఆహారంలో ఉల్లి వెల్లుల్లి తీసుకోరాదు. మద్యం, మాంసం నిషిద్ధం. బ్రహ్మచర్యం విధిగా పాటించాలి.

ఈ పారాయణాలు చేయడం శుభకరం

శని త్రయోదశి రోజు విశేషించి శని దోషాలు పోగొట్టే దశరథ ప్రోక్త శని స్తోత్రం పఠించడం సర్వదా శ్రేయస్కరం. అలాగే ఈ రోజు నల దమయంతి చరిత్ర చదివినా, విన్నా శని దోషాలు తొలగుతాయి. "ఓం శం శనైశ్చరాయ నమః" అనే మంత్రాన్ని లేదా శని గాయత్రి మంత్రాన్ని 21 సార్లు పఠించడం మంచిది. హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయడం కూడా సత్ఫలితాన్నిస్తుంది. అలాగే రావిచెట్టు కింద నువ్వుల నూనెతో కానీ, ఆవనూనెతో కానీ దీపారాధన చేయడం మంచిది. ఆలయానికి వెళ్లడం వీలు కాలేదా!

కొన్ని కారణాల వల్ల ఆలయానికి వెళ్లడం వీలు కాని వారు ఇంట్లోనే నువ్వుల నూనెతో దీపారాధన చేసి, శని దేవుని మూల మంత్రాన్ని 11 సార్లు జపించుకోవాలి. హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయడం, శివాష్టోత్తర శతనామావళి పఠించడం వంటివి చేయడం వల్ల శని దోషాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భక్తి ముఖ్యం

ప్రధానంగా శని దోషాలు పోగొట్టుకోవడానికి

# పౌర్ణమికి ముందు కుబేర పూజ- ఇలా చేస్తే అష్టైశ్వర్యాలు మీ సొంతం!

ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. మరి భాగ్యాలను ప్రసాదించే కుబేరుని ఎప్పుడు పూజించాలి? ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో ఈ కథనంతో తెలుసుకుందాం.

**ఎవరీ కుబేరుడు?**

సహజంగా కుబేరుని పేరు వినగానే వేంకటేశ్వర స్వామికి అప్పిచ్చిన వాడిగా మాత్రమే గుర్తొస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం, లక్ష్మీదేవికి పతి అయిన వేంకటేశ్వర స్వామి అంతటివానికే అప్పిచ్చాడంటే కుబేరుడు మహా ధనవంతుడని తెలుస్తోంది. మన నిత్యజీవితంలో డబ్బున్న మారాజుల్ని కుబేరులతో పోలుస్తాం. సిరి సంపదలకు, నవ నిధులకు అధిపతి అయిన కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు. అథర్వణ వేదం ప్రకారం ఈయన గుహ్యాధిపుడు. కుబేరుడు అంటే 'కు' అంటే అవలక్షణాలున్న, 'బేరం' అంటే శరీరము కలవాడు అని అర్థం.

పురాణాల ప్రకారం కుబేరుని స్వరూపం

కుబేరుడు పేరుకి తగ్గట్టుగానే పొట్టిగా, పెద్ద పొట్టతో, మూడు కాళ్లు, ఒకే కన్ను, ఎనిమిది పళ్ళతో ఉంటాడని, ముఖము ఎడమ వైపుకి వాలినట్టు ఉంటుందనీ మన పురాణాలలో వివరించి ఉంది. శివ పురాణం, మత్స్య, స్కంద పురాణాల ప్రకారం, కుబేరుని శరీరం వినాయకుని పోలి ఉంటుందని తెలుస్తోంది.

**కుబేరుని జననం**


కైలాసం వద్ద ఉండే అలకానగరం కుబేరుని నివాస స్థలం. భరద్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని విశ్రవునికిచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికి జన్మించిన వాడే . విశ్రవుని కుమారుడు కాబట్టి ఇతనికి వైశ్రవణుడని పేరు. ఈ వైశ్రవణుడే కుబేరుడు.

**సకలజన పూజనీయుడు**

హిందువులే కాక, బౌద్ధ, జైన మతాల వారు కూడా అధికంగా పూజించే దైవం కుబేరుడు. బౌద్ధులు ఈయనని వైశ్రవణుడు లేదా జంభాలుడు అని పిలుస్తారు. ఈ విశ్వంలో అనేక సంపదలున్నాయి. అయితే ఆ సంపద ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నప్పటికీ దానికి అధిపతి మాత్రం కుబేరుడే !

**నవనిధులు**

మన పురాణాల ప్రకారం నవనిధులనే గొప్ప సంపదలున్నాయి. అవే పద్మనిధి, మహాపద్మ నిధి, శంఖనిధి, మకరనిధి, కచ్ఛపనిధి, ముకుందనిధి, కుందనిధి, నీలనిధి, వర్చసనిధి అనే వాటిని 'నవ నిధులు' అంటారు. ఈ




నవనిధులు కుబేరుని అధీనంలో వుంటాయి. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అర్చావతారమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కూడా తన వివాహానికి అవసరమైన ధనాన్ని కుబేరుని నుంచే అప్పుగా తీసుకున్నాడు. అలాంటి కుబేరుడి అనుగ్రహం లభిస్తే అంతకన్నా అదృష్టం ఏముంటుంది? ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించుకునే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య భాగ్యాలు కలుగుతాయని విశ్వాసం. మరి కుబేరుని ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో తెలుసుకుందాం.

**కుబేరుని పూజా విధి**

శుక్రవారం పౌర్ణమి కలిసి వచ్చిన రోజు కానీ, శుక్రవారం దశమి తిథి రోజుకాని, లేదా పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు కానీ కుబేర పూజ చేయడం శ్రేష్టం. ముఖ్యంగా అధికమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శు క్రవారం కుబేర పూజ చేయడం అన్ని విధాలా శ్రేష్టమని పండితులు చెబుతున్నారు. మే 29, అధికమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శు క్రవారం ఈ పూజ చేయడం శుభకరం. ఈ రోజు సూర్యోదయంతో తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని ఇల్లంతా సువాసన భరితమైన ధూపాన్ని వేయాలి. ప్రశాంతమైన మనసుతో పూజ ప్రారంభించాలి. రాహుకాలం, యమగండం లేని సమయంలో పూజ ప్రారంభించాలి. కుబేరుని అనుగ్రహం కోసం చేసే ఈ పూజ వీలైనంత వరకు శు క్రవారం సంధ్యా సమయంలో చేయడం అధిక ఫలాన్ని ఇస్తుందని శాస్త్రం చెబుతోంది.

**పూజకు ఇలా సిద్ధమవుదాం**

పూజామందిరంలో తూర్పు దిశలో పద్మాసనంలో కూర్చోవాలి. ముందుగా చెక్కతో చేసిన పీటపై పసుపు లేదా ఎర్రటి వస్త్రాన్ని పరచాలి. పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, చందనం, అరటి ఆకు, మామిడాకులు, తమలపాకులు, ఫల పుష్పాలు, సాంబ్రాణి, కర్పూరం, నవధాన్యాలు, అరటి పండ్లు ముందుగా సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి.

**కలశపూజ**

ఒక రాగి చెంబులో కానీ, వెండి చెంబులో కానీ శుద్ధ జలాన్ని నింపి, అందులో కొంచెం పసుపు, కుంకుమ, అక్షింతలు, రూపాయి నాణెం వేసి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. ముందుగా సిద్ధం చేసుకున్న పీటపై గణపతిని, కులదైవాన్ని, కుబేరుని యంత్రం, ధన్వంతరీ భగవానులను చిత్రపటాలను ప్రతిష్టించుకోవాలి. కలశం ఎదురుగా నెయ్యితో దీపాలు వెలిగించాలి. ముందుగా భూమి పూజ, కలశ పూజ శాస్త్రోక్తంగా చేయాలి.

**గణపతి పూజ**

ముందుగా విఘ్నాలు తొలగించమని ప్రార్థిస్తూ గణాధిపతిని పూజించాలి. పసుపు గణపతిని తయారు చేసి గణేశుని షోడశ నామాలతో పూజించాలి. అనంతరం వినాయకుని పంచామృతాలతో అభిషేకించాలి. ఓం గం గణపతయే నమ: అని ఐదు సార్లు జపించాలి. ఒక తమలపాకులో చిన్న బెల్లం ముక్కను ఉంచి గణనాథునికి నివేదించి నమస్కరించుకోవాలి.

**ఇంట్లోని నిధి పూజ**

గణపతి పూజ పూర్తయ్యాక మన ఇంట్లో ఉన్న బంగారు లేదా వెండి ఆభరణాలను పవిత్ర జలాలతో శుభ్రంగా కడిగి పూజలో ఉంచాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలుంటే వాటిని కూడా శుభ్రం చేసి పూజలో ఉంచాలి. బంగారు వెండి ఆభరణాలను పసుపు, అక్షింతలతో పూజించాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలను కుంకుమ, సింధూరం, అక్షింతలతో పూజించాలి.

కుబేరుని యంత్రం పూజ

కుబేరుని యంత్రాన్ని భక్తిశ్రద్ధలతో అక్షింతలతో, పారిజాత పూలతో కుబేర అష్టోత్తరాన్ని పఠిస్తూ పూజించాలి. అనంతరం ఓం శ్రీ కుబేరాయ నమ:, ఓం గళ హారతి ఇచ్చి నమస్కరించుకోవాలి.

కుబేర పూజాఫలం

విశేషమైన శుభ ఫలితాలనిచ్చే ఈ కుబేర పూజ భక్తిశ్రద్ధలతో ఆచరించడం వలన ఎన్నో జన్మల నుంచి వెంటాడుతూ వస్తున్న దారిద్ర్యం తొలగుతుంది. ఈ పూజ చేసిన వారి వంశంలో

# నీలి మేఘమాలవో, నీలాల తారవో!

నీలి మేఘ మాలవో, నీలాల తారవో! నీ సోయగాలలో మదినీ దోచిపోదువో.. రాగాల తేలిపోదమే! జాగేల చాలునే! రావో యుగాల ప్రేయసీ నన్నాదరించవే!" అంటూ ఖాళీగా ఉన్నపుడు మనసులో పాడుతుంటారా? లేదంటే ఖాళీ ప్లేట్ పట్టుకుని వేళ్లతో సరిగమలు వాయిస్తుంటారా?అవేమీ కాదు! నేను మ్యూజిక్ లవర్ మాత్రమే! అంటారా? సరిగ్గా ఇలాంటి వాళ్ల కోసమే ఓ సరికొత్త ట్రెండ్ నడుస్తోందని మీకు తెలుసా ఆపాత మధురాలు మొదలుకుని ఇవాళ్టి రొమాంటిక్ గీతాల వరకూ మనసుకి నచ్చిన పాటల్ని అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్. సమయం శనివారం సాయంత్రం. అక్కడికి మిమ్మల్ని ఎవరూ ఆహ్వానించరు! మీకు మీరుగా వెళ్లి ఆస్వాదించడమే! పదండి! జామింగ్ సెషన్స్ అంటే ఏమిటో చూద్దాం!వీకెండ్ అండే పార్టీలు, పబ్?లే అనుకుంటుంటారు చాలా మంది. కానీ, కొంత మందికే తెలిసిన ట్రెండ్ జామింగ్ సెషన్. కేవలం శనివారం సాయంత్రం ఓ చిన్నపాటి కెఫేలో కలుస్తారు. అందరూ కొత్తవాళ్లే! సంగీత విద్వాంసులెవరూ ఉండరు. మీకు నచ్చిన పాట, నచ్చిన రాగంలో పాడుకోవడమే కాదు! మీకు నచ్చిన మ్యూజిక్ పరికరాన్ని తీసుకుని స్వరాలు పలికించొచ్చు. అందరూ కొత్తవాళ్లే కావడంతో సిగ్గు పడాల్సిందేమీ లేదు. పైగా అక్కడికి వెళ్తే చాలు! మీ ఆనందం రెట్టింపవుతుందనడంలో గ్యారెంటీ ఖాయం.మహిళలూ – మీ జీవ గడియారం సరిగానే పనిచేస్తోందా?అక్కడకి వచ్చేవాళ్లంతా కొత్తవాళ్లే. కానీ, మైక్ ముందుకు వెళ్లగానే వాళ్ల బిడియం మాయమైపోయి పాడుతుంటే ఒకరు గిటార్ మీటుతుంటారు, మరొకరు కీబోర్డ్ పై



వేళ్లను నాట్యం చేయిస్తుంటారు. మిగిలిన వారంతా మీ పాటను వింటూ, మ్యూజిక్ ఎంజాయ్ చేస్తూ లయబద్ధంగా చప్పట్లు కొడుతుంటారు. మీ ప్రతిభ ఏమాత్రం కొలమానం కాదు! పాల్గొనడమే జామింగ్ సెషన్స్? ప్రత్యేకత.మహిళలకు మాత్రమే!మీ మనసుకి నచ్చిన పాటల్ని నచ్చినట్లుగా అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్ ప్రత్యేకత. ఇక్కడ ఎవరూ గొప్ప సింగర్లు, జడ్జిలు కాదు. సంగీతాన్ని ప్రేమించడమే వారి ప్రధాన అర్హత. అందుకే, గృహిణులు, విద్యార్థినులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు ఈ సంగీత వేదికల వైపు అడుగులు వేస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారూ అక్కడకు చేరుకుంటున్నారు. మోడర్న్ మహిళల 'ఎమోషనల్ డీటాక్స్' సెంటర్స్‌గా మెట్రో నగరాలకు పరిమితమైన వీటి సందడి నుంచి నేడు టైర్ 2,3 పట్టణాలకూ చేరుతోంది.ఒత్తిడిని మాయం చేసే "మ్యూజిక్ థెరపీ"ఉరుకుల, పరుగుల జీవనశైలితో మహిళలకు వ్యక్తిగత సమయం దొరకడం లేదు. ఈ జీవన ప్రయాణంలో తమని తాము కోల్పోతున్నామనే చాలామంది భావన. దీన్ని పోగొట్టేందుకు జామింగ్ సెషన్స్ వంటివి మ్యూజిక్ థెరపీగా పనిచేస్తున్నాయి. చాలామందికి పాటలు పాడాలనే కోరిక ఉన్నా 'స్టేజ్ ఫియర్' పెద్ద అవరోధంగా ఉంటుంది. 'ఎవరు, ఏమనుకుంటారో' అనే బిడియం వారిని అడ్డుగోడగా మారుతుంది. కానీ, ఈ జామింగ్ కల్చర్ వాటన్నింటినీ తుడిచేస్తుంది. తప్పులు దొర్లినా, స్వరం కాస్త అటు ఇటు అయినా పాడే ప్రతి పాటకూ చప్పట్ల రూపంలో మీకు ప్రోత్సాహం దొరుకుతుంది. సరిగ్గా ఇలాంటి ప్రోత్సాహక పూరిత స్వేచ్ఛా వాతావరణం అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఈ నేపథ్యంలో ఇంటి పనులు, ఉద్యోగాల్లో ఒత్తిడి ఫీలవుతున్న మహిళలే కాదు! విద్యార్థినులూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంస్కృతిలో భాగమవ్వడానికి గృహిణులూ ఆసక్తి చూపుతున్నారు. తమలో దాగున్న సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటూనే మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు.మనిషికీ, మనిషికీ మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో ఇలాంటి జామింగ్ సెషన్స్ (సంగీత వేదికలు) సామాజిక చొరవనూ పెంచుతున్నాయి. కేవలం పాటలే కాదు కొత్త ఆలోచనలకు సైతం వేదికవుతున్నాయి. వృత్తిపరమైన సలహాలు ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు కొత్త స్నేహాలు చిగురిస్తున్నాయి. మీరూ ఈ సంగీత సాయంత్రాల్లో పాల్గొనండి, వినిపించే ప్రతి రాగంలోనూ ఒక కొత్త కథ, పలికే ప్రతి స్వరంలోనూ ఒక కొత్త స్నేహం మిమ్మల్ని

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాల నుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటు న్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.

బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.

వయస్సు పెరిగే కొద్ది వేధించే చర్మ సమస్యలు – ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట.అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నా రు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు. పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకో ండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు.ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పుడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట.స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు.రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీంచాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట.టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చుట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,**
జిల్లాలోనిపిల్లలభవిష్యత్తును పోలియో మహమ్మారి బారి నుండి రక్షించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జూన్ 28 (ఆదివారం) నాడు జిల్లావ్యాప్తంగా 'పల్స్ పోలియో' చుక్కల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన గోడ ప్రతులను పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నేనే స్వయంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. సీతారాం వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభిస్తున్నామని అన్నారు. జిల్లా ప్రజలకు, పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయునది 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. మన జిల్లాలో ఈ వయస్సు కలిగిన 46,516 మంది పిల్లలను గురించి, అందరికీ చుకతెలిపారు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపా రు.దీనికోసం జిల్లావ్యాప్తంగా 3,101 వ్యాక్సిన్ వైల్స్, 667 పోలియో బూత్‌లు, 14 ట్రాన్సిట్ పాయింట్లు, 22 మొబైల్ బృందాలు, మరియు 86 రూట్ సూపర్‌వైజర్లను అందుబాటులో ఉంచాము. అన్ని పి హెచ్ సి లు, పి పి.యూనిట్లు, గ్రామాలు మరియు బూత్‌లలో సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఈ బృహత్తర కార్యం కోసం మొత్తం 2,668 మంది వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పనిచేస్తున్నారు. పోలియో చుక్కల కార్యక్రమం ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది. ఇటుక బట్టీల్లో పని చేసే కుటుంబాలు, వలస కార్మికులు, సంచార జాతులు, నిర్మాణ కార్మికులు, మత్స్యకారులు, పట్టణ శివారు ప్రాంతాలు, కొత్త కాలనీలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో నివసించే హైరిస్క్ వర్గాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాం. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చుక్కల మందు వేయాలని ఇప్పటికే ఆరోగ్య సిబ్బందిని ఆదేశించడమైనది. ఈరోజు సాధారణ ఇమ్మ్యునైజేషన్‌లో భాగంగా పోలియో వ్యాక్సిన్ తీసుకున్నప్పటికీ, రేపు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో మళ్లీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలి. పోలియో రహిత సమాజ స్థాపన కోసం తల్లి దండ్రులందరూ బాధ్యతగా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కుజి తీసుకువచ్చి, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు సోమ మంగళవారాలలో సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు పంపిణీ చేస్తారని అన్నారు

# జాతీయ అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలి

**నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చిన ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కే లక్ష్మణ్**



**వరంగల్,**
ఈనెల 29న వరంగల్ జిల్లాలో బూత్ అధ్యక్షుల విజయసంకల్ప సమ్మేళన కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ గారు రానున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారి అధ్యక్షతన సత్యం కన్వెన్షన్ హాల్ హంటర్ రోడ్ లో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కే లక్ష్మణ్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కే లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, జాతీయ అధ్యక్షుల రాకను పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనను ఒక చారిత్రాత్మక విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదలాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్తనేని ధర్మారావు, గువ్వల బాల రాజు, వరంగల్ జిల్లా ప్రభరి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వన్నాల శ్రీరాములు, టి రాజేశ్వరరావు, కొండేటి శ్రీధర్, రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధం నరేష్, దాస్యం అభినవ్ భాస్కర్, సర్వోత్తమ్ రెడ్డి, మాజీ జిల్లా వంగాల సమ్మిరెడ్డి, మంద ఐలయ్య, దొంతి దేవేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర మహిళ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల రెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా పదాధికారులు, వివిధ మూర్ఛ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సమరభేరి

## సభకు ప్రముఖులకు ఆహ్వానం

**ఆహ్వానించిన పటేల్ వనజ బృందం**



**హైదరాబాద్,**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జూలై 5న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "రాజ్యాధికార సమర భేరి" భారీ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ ఆధ్వర్యంలోని బృందం పలువురు ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసింది. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, పి.ఓ.డబ్ల్యూ. అధ్యక్షురాలు సంధ్య, నవ తెలంగాణ ఎడిటర్ రాంపల్లి రమేష్, టీ10 న్యూస్ ఛానల్ సీఈఓ సుందర్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాబ్ బాబులను మర్యాదపూర్వకంగా కలిసి సభ ఆహ్వాన పత్రికలను అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సమరభేరి సభకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పటేల్ వనజ కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సుదర్శన్ గౌడ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బత్తిని మీనా గౌడ్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వీరమల్లు అనిల్,రాష్ట్ర సహాయ కార్యదర్శి గిరిగాని బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.

# వేస్టేజ్ ఉత్పత్తులతో

## సులభంగా వ్యవసాయం



**విశాలజ్యోతి (దంతాలపల్లి):** దంతాలపల్లి మండల పరిధిలోని రేపోణి గ్రామంలో వేస్టేజ్ హోమ్ మీటింగ్ నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వేస్టేజ్ డైమండ్ డైరెక్టర్ రమేష్ రమ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి భూమి సారాన్ని పెంచి అధిక దిగుబడి ఇస్తుందని వేస్టేజ్ కంపెనీ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను అందిస్తుందని అన్నారు. పర్యావరణానికి సురక్షితంగా ఉంటూ పంటల నాణ్యతను పెంచడంలో సహాయపడుతుందన్నారు.

**వెస్టేజ్ అగ్రి ఉత్పత్తుల వాటి ప్రయోజనాలు :**
అగ్రీ 82 ఇది 82% చురుకైన పదార్థాలతో కోనాన్ -ఆయానిక్ స్ప్రే ఇది పురుగు మందులు మరియు ఎరువులు మొక్కలపై సమానంగా వ్యాపించేలా చేస్తుంది అదనంగా భూమిలో తేమ నింపుకోవడానికి మరియు నీటి శోషణను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు.

**అగ్రీ హ్యూమిక్ :** ఇది మొక్కలు పెరుగుదలను ప్రోత్సహించే సహజ సిద్ధమైన బయోస్టిమ్యులెట్ భూమిలోని సూక్ష్మజీవుల చర్యలను వేగవంతం చేసి మొక్కల వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు

**అగ్రి గోల్డ్ :** మొక్కలలో పోషకాలను మెరుగుపరుస్తుంది వాతావరణంలో వచ్చే మార్పులను మరియు ఒత్తిడి నుండి పంటను రక్షించి రైతులకు అందిస్తుంది

**అగ్రి ప్రొటెక్ :** మొక్కలకు సోకే వివిధ రకాల తెగుళ్లను మరియు సిలింద్రాల నుండి పంటలను కాపాడడానికి తోడ్పడుతుంది అన్నారు. పంటలకు రోగ నిరోధక శక్తి పెంచుతుంది.

**అగ్రీ మాస్:** ఈ ప్రోడక్ట్ మొక్కలు పుత మరియు పిందే దశలో ఉన్న పంటలకు అద్భుతమైన పోషణను అందిస్తుంది. మొక్కలకు పూసిన పూత రాలిపోకుండా కాపాడే అధిక దిగుబడి రైతులకు అందిస్తుంది అన్నారు. ఇలాంటి ప్రోడక్టు రైతులు వారి అధిక లాభాలు పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో వేస్టేజ్ డైమండ్ డైరెక్టర్ రమేష్ రమ గంగా అశ్విని సుమతి గౌతమి రష్మిక గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయవంతం చేయాలి



**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

**భద్రాద్రి కొత్తగూడెం**
పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు.శనివారం కార్యాలయంలో ఆయన జిల్లా వైద్యాధికారులు సిబ్బందితో నిర్వహిం చిన జూమ్ సమీక్ష సమావేశంలో పల్స్ పోలి యో కార్యక్రమంపై కీలక సూచనలు చేశారు. ఈనెల 28 నుండి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. జిల్లాలో 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 98 818 మంది 0-5 సంవత్సరంలోపు పిల్లలకు పోలి యో చుక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మొత్తం925 బూత్‌లు 38 ట్రాన్సిట్ పాయిం ట్లు, 1001 టీములు ఏర్పాటు చేయడం జరి గిందని తెలిపారు. పల్స్ పోలియో కార్య క్రమాన్ని వంద శాతం విజయవంతం చేయడం అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి వైద్యాధికారి ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని తుకారాం రాథోడ్ పిలుపు నిచ్చారు. అనంతరం పల్స్ పోలియో బ్యాన ర్ను కూడా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, ప్రతాప్ డిప్యూ టీ డెమో నాగలక్ష్మి, సిహెచ్ఓ నాగభూషణం, హెచ్ ఇవో రాంప్రసాద్, రామా రావు,హరి కృష్ణ,నర్సింగ్ ఆఫీసర్‌ప్రియాతదితరులు పాల్గొన్నారు.

# రూ.40 లక్షలతో పాఠశాల అదనపు తరగతి గదులు

**ప్రయాణించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.**



**పెద్దపల్లి జిల్లా,**
జూలపల్లి మండలం చీమ లపేట గ్రామంలో రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రాథమిక ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభం మరియు రూ. 10 లక్షలతో అంతర్గత సి.సి రహదారుల నిర్మాణం కోసం శంకు స్థాపన చేసి అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు 10,01,160 /- లక్షల రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తన సోదరులు స్వర్గీయ చింతకుంట సుధాకర్ రావు గారి జ్ఞాపకార్థంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు, చీమలపేట గ్రామ ఉపసర్పంచ్ మధుకర్ గారికి మరియు టీం సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన మరియు రన్నరప్ గా నిలిచిన జట్లకు బహువతులు ప్రధానం చేయడం జరిగింది అని చీమలపేట గ్రామానికి తన అన్న సుధాకర్ రావు గారు సుపరిచితుడు ఈ గ్రామంలో ప్రతి ఇల్లు తన అన్నకు తెలిసినవాళ్లే అని అతని మరణ అనంతరం తాను రాజకీయల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా బాధ్యత నిర్వహిస్తున్న తరుణంలో జూలపల్లి, ఎలిగేడు జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయడంతో చీమలపేట గ్రామా ప్రజలు తన అన్న సుధాకర్ రావు గారిపై ఉన్న ప్రేమతో మరియు నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసి గెలిపించారు. ఆనాడు చీమలపేట గ్రామంలో త్రాగు నీరు సమస్య ఉండటంతో బోరు వేసి త్రాగునీటి సమస్య లేకుండా చేయడం జరిగిందని 1997-98 సంవత్సరంలో జన్మభూమి కార్యక్రమంలో పాఠశాల నూతన గదులను నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామస్తుల ఆలోచన ప్రకారం ఈరోజు 40 లక్షల రూపాయల నిధులతో రెండు అదనపు తరగతి గదులను నిర్మాణం చేపట్టి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.తాను శాసనసభ్యుడిగా గెలుపొందిన రెండున్నర సంవత్సరాల్లో చీమలపేట గ్రామంలో దాదాపు కోటి రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మరియు రూ.10 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి త్వరలో రోడ్డు పనులు పూర్తి చేస్తాం వాటితో పాటు అంగన్వాడీ భవన రిపేర్ కోసం 2 లక్షలు మరియు గ్రామపంచాయతీ రిపేర్ కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చెర్మన్ కొమ్మ పోచాలు పలు గ్రామాల సర్పంచ్ లు,లంక స్వామి ఉపసర్పంచ్ తొంటి మధుకర్ మరియు అధికారులు, తహశీల్దార్ దత్తు ప్రసాద్ ఎంపీవో,వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు,లోక జలపతి రెడ్డి, బొజ్జ శ్రీనివాస్,పుల్లరి వేణుగోపాల్ రావు,దరబోను నర్సింగ్ యాదవ్,మెతుకు కాంతయ్య,శ్రీకొండ కొంరయ్య,కందుకేరు అంజయ్య,బండీ స్వామి,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నార

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుంది

**యోగ శిక్షకులు మిద్దె అజయ్**





**కామారెడ్డి జిల్లా,**
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు ఆదేశాలతో అధ్యాపకులు విద్యార్థులకు యోగ శిక్షణ, ధ్యానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి, యోగా శిక్షకుడు అజయ్ కుమార్ రెండు గంటల పాటు యోగా ఆసనాలు వేసి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే యోగా వలన కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు యోగా కోసం సమయం కేటాయించాలి అని సూచించారు. యోగా వలన ఆరోగ్యం తో పాటు మానసిక ధైర్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు. వీరేశం, సతీష్ లు మాట్లాడుతు యోగా ప్రాధాన్యత గురించి తెలియచేశారు. ఇక్కడ చదివే విద్యార్థులకు విద్య తో పాటు అన్ని రంగాలలో తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు సిద్ధంగా ఉన్నారని విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మల్లేశం, శ్రీకాంత్, అలంపల్లి శ్రీనివాస్, సర స్వతి, మనీషా, హారిక సిబ్బంది నరసయ్య, సోటేరియా పాల్గొన్నారు.

# గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

**అందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి**
**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



భద్రాద్రి కొత్తగూడెం

గోదావరి నదిలో వరదల నేపథ్యంలో ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపటాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో గోదావరి వరదలను ఎదుర్కొనేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలినోవో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వరదల అనంతరం అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని వైద్యశాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో గోదావరి నీరు చేరకుండా వర్షపు నీరు వేగంగా నదిలోకి వెళ్లేలా పంపింగ్ మోటార్లను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీరు వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందించాలన్నారు. గిరిజన రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని ఎరువులు ముఖ్యంగా యూరియా వినియోగంపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా జాతీయ రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు పుష్కరాల ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం మంత్రి భద్రాచలం--కూనవరం రహదారిపై చేపడుతున్న కరకట్ట నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో ఆరా తీశారు. మూడు సంవత్సరాలుగా పనులు పూర్తికాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సారపాక జాతీయ రహదారిపై ఐటీసీ ఈస్ట్ గేట్ సమీపంలో గోదావరి వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ ప్రాంతంలో జాతీయ రహదారి ఎత్తును పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో ప్రజల ప్రాణ ఆస్తి రక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి రెవెన్యూ ఎస్‌డీఆర్‌ఎఫ్ ఎన్‌డీ ఆర్‌ఎఫ్ తదితర శాఖలతో సమన్వయంగా సహాయక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వర దల వల్ల ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు తీసు కోవాలని సూచించారు. వరదలకు ముందు వరదల సమయంలో అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సన్నద్ధతతో ఉండాలని వర్షపాతం వరద పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గోదావరి వరదల సమయంలో బూర్గంపాడు అశ్వాపురం ప్రాంతాలు అధికంగా ప్రభావితమవుతాయని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సన్నద్ధతలో పరిశ్రమల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఎ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, అటవీ, అగ్నిమాపక, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన పొంగులేటి




ఖమ్మం జిల్లా,

పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో శనివారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు విస్తృతంగా పర్యటించారు. ఒకవైపు చిరుజల్లులు కురుస్తున్నా.. వర్షపు చినుకుల సాక్షిగానే దుబ్బతండా, లాల్ సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో రూ. 16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి గారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో తండాలు, పల్లె ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల వల్ల బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకే ఈ పనులను త్వరితగతిన మంజూరు చేయించామని పేర్కొన్నారు. వానలు పడుతున్నా ప్రజల కోసం ప్రగతి పనులు ఆపబోమని, అధికారులు కూడా అంతే వేగంతో నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి పొంగులేటి తన పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జడ్పీ రోడ్డు గైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో, అలాగే జడ్పీ రోడ్డు నుండి కొత్తూరు – ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లాల్ సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో జీళ్ళచెరువు మీదుగా కొండాపురం నుంచి మోటాపురం వెళ్ళే ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రెండు వంతెనల (బ్రిడ్జిల) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల జిల్లా, నిజయోజక, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వలిగొండలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పర్యటన

**ప్రజా సమస్యలపై ఆరా, చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం..**

యాదాద్రి భువనగిరి జిల్లా,

భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈరోజు తన సొంత ఊరైన వలిగొండలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా పలువురు కుటుంబాలను పరామర్శించి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి ప్రాణమిత్రుడు



రామచంద్రు ముదిరాజ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, ఆ కుటుంబానికి రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "సొంత ఊరి ప్రజలంటే నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నా వంతు సహాయం అందిస్తూనే ఉంటాను" అని తెలిపారు. ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సాయానికి రామచంద్రు ముదిరాజ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో వెంటనే చేయూతనివ్వడం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని స్థానికులు అభినందించారు.

# వరంగల్ కుషల్ మహోత్సవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని




వరంగల్,

వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ కుషల్ మహోత్సవ్ -- కుషల్ భారత్, వికసిత్ భారత్ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు , వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వరంగల్ అని పేర్కొన్నారు. ఇప్పటికే వరంగల్ విద్యా కేంద్రంగా ఎదిగిందని, రానున్న రోజుల్లో హెల్త్ హబ్, స్పోర్ట్స్ హబ్‌గా కూడా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. మామునూరు విమానాశ్రయం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ద్వారా వరంగల్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. స్థానిక యువత ఆ అవకాశాలను అందిపుచ్చుకునేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగాలకు అవసరమైన ప్రావీణ్యం, శిక్షణను అందించడంలో ఇలాంటి కుషల్ మహోత్సవ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, మాజీ ఎంఎల్ సి కపిలవాయి దిలీప్,మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కళాశాల చైర్మన్ ఓడితల సతీష్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ లో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలి

**పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి**




తొర్రూరు,

తొర్రూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు మరియు పార్టీ శ్రేణులందరూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, పార్టీ శ్రేణులు సంబంధిత బిఎల్ వో లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సవరణ, ధృవీకరణ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని పేర్కొంటూ, ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.

# నీట్ పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది

**వరంగల్ డీసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్**




వరంగల్,

వరంగల్ పట్టణం లోని టీపీసీసీ ఆదేశాల మేరకు పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు ప్రారంభించిన "ఛాత్రోన్ కి గూంజ్" ఉద్యమానికి మద్దతుగ విద్యార్థులతో ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ గారుఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, తరచూ జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియల్లో జాప్యాలు లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు కష్టపడి పరీక్ష లకు సిద్ధమవుతుంటే, పేపర్ లీకేజీల కారణంగా వారి శ్రమ వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ ఉద్యోగాల భర్తీపై స్పష్టమైన విధానాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. యువత గొంతుకే దేశ భవిష్యత్తు –ఛాత్రోన్ కి గూంజ్ విజయవంతం కావాలి అని అన్నారు.

# సింగరాజుపల్లిలో "హర్ ఘర్ జల్" కార్యక్రమం ప్రారంభం




జనగామ జిల్లా

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో "హర్ ఘర్ జల్" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిషన్ భగీరథ ఏ ఈ శ్రీమతి మానస గారికి గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హర్ ఘర్ జల్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు



వరంగల్ జిల్లా

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో స్టానిక సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ గారితో కలిసి పాల్గొన్న మండల కాంగ్రెస్ అద్యక్షులు జాటోత్ శ్రీనివాస నాయక్. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాటాడుతూ ఓటర్లకు అవసరమైన అవగాహన ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఎల్ఎ లను భాగస్వామ్యం చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చుడలాని గ్రామ అధ్యక్షులకు సూచించారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని,ప్రతి ఒక్క ఓటు తొలగించకుండా కాపాడుకునే భాధ్యత టిసుకోవలాని పార్టీ బి ఎల్ ఎ లను, సర్పంచ్లను, గ్రామ పార్టీ అధ్యక్షులను సినియర్ నాయకులాను, మండల, జిల్లా నాయకులను,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ,అనుబంధ సంఘల అధ్యక్షులను, మాజీ ప్రజాప్రతినిధులను, క్రియాశీల కార్యకర్తలను కోరినారు.

# విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన



కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,

కుమురం రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ షీ టీమ్, ఆసిఫాబాద్ పట్టణం లోని జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రేరణాత్మక తరగతులు నిర్వహించి, ప్రాధాన్యతను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. అలాగే సోషల్ మీడియా లో వ్యక్తిగత ఫోటోలు పోస్ట్ చేయవద్దని, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వంటి మాధ్యమాల దుష్ప్రభావాలను వివరించారు. సోషల్ మీడియా కారణంగా కలిగే మానసిక ఒత్తిడి, వల్ల చదువు సన్నగిల్లుతుందని అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసిఫాబాద్ షీ టీం ఫోన్ నంబర్ 8712670564 కు సమాచారం అందించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఇంచార్జ్ బిక్కలాల్, సిబ్బంది స్వప్న, వరలక్ష్మి ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ రద్దు



ఐర్లాండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన భారత్ 34 పరుగుల తేడాతో ఓడి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. ఐర్లాండ్ విధించిన 183 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. 148 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ మినహా అంతా విఫలమయ్యారు.అయితే ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ అనూహ్యంగా రద్దయ్యింది. ఐర్లాండ్ బౌలర్ లియామ్ మెక్‌కార్తీ వేసిన 8వ ఓవర్‌లో సింగిల్ తీయడం ద్వారా అభిషేక్ శర్మ 19 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ సమయంలో అభిషేక్ శర్మ స్కోర్‌ను 50 గా చూపించడంతో అతను సెలెబ్రేట్ చేసుకున్నాడు. భారత ఆటగాళ్లు కూడా డగౌట్‌లో నిలబడి అభిషేక్‌ను అభినందించాడు.ఆ మరుసటి బంతికే డీప్ మిడ్ వికెట్‌లో బెంజమిన్ కల్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ సమయంలోనూ స్కోర్ కార్డులో అభిషేక్ శర్మ స్కోర్‌ను 20 బంతుల్లో 50 పరుగులుగా చూపించారు. అయితే రెండో ఓవర్‌లో లెగ్ బై సవరణ కారణంగా అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ కాస్త 49 పరుగులుగా మారింది. భారత ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో ఐర్లాండ్ పేసర్ జయ్ మూంద్రా వేసిన ఆఖరి బంతి షార్ట్ ఫైన్ లెగ్ వైపు వెళ్లగా అభిషేక్ శర్మ సింగిల్ తీసాడు.ఆన్ ఫీల్డ్ అంపైర్ దానిని బ్యాట్‌కు తగిలిన పరుగుగా ప్రకటించాడు. కానీ అది లెగ్ బై అని తేలడంతో అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ నుంచి ఆ పరుగును తొలగించారు. దాంతో అతని హాఫ్ సెంచరీ కాస్త 49 పరుగులకు తగ్గింది.183 పరుగుల లక్ష్య ఛేదనలో అభిషేక్ శర్మ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. సంజూ శాంసన్(5), ఇషాన్ కిషన్(1), శ్రేయస్ అయ్యర్(3) పవర్ ప్లేలోనే వెనుదిరిగినా తనదైన శైలిలో బ్యాటింగ్‌తో చెలరేగాడు. కానీ అతన్ని మెక్‌కార్తీ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి భారత్ పతనాన్ని శాసించాడు. ఆ తర్వాత తిలక్ వర్మ(21 బంతుల్లో 3 ఫోర్లతో 19), వాషింగ్టన్ సుందర్(12 బంతుల్లో 9) విఫలమవ్వగా.. శివమ్ దూబే(25) కాస్తా పోరాడాడు. కానీ ఐర్లాండ్ బౌలర్లు అవకాశం ఇవ్వకుండా వరుసగా వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం. 11 ప్రయత్నాల తర్వాత భారత్‌ను ఓడించి ఐర్లాండ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఆదివారం జరగనుంది.

# ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేదు

## టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

మిడిల్ ఓవర్లలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయకపోవడం తమ పతనాన్ని శాసించిందని టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మిడిల్ ఓవర్లలో కట్టడిగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని 140 పరుగులకు కట్టడి చేసి ఉంటే లక్ష్యాన్ని ఛేదించడం సులువయ్యేదని తెలిపాడు.రెండు టీ20ల సిరీస్‌లో భాగంగా ఐర్లాండ్‌తో శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన భారత్ 34 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్..బ్యాటింగ్ కంటే బౌలింగ్ వైఫల్యమే తమ ఓటమికి ప్రధాన కారణమని చెప్పుకొచ్చాడు. గ్రౌండ్‌కు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు.'ఆరంభంలో మా బౌలర్లు చాలా బాగా బౌలింగ్ చేశారు. వారికి పిచ్ నుంచి స్వింగ్ లభించింది. రెండు వికెట్లు కూడా తీశారు. దాంతో మాకు అద్భుతమైన ఆరంభం దక్కింది. కానీ మిడిల్ ఓవర్లలో మా ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయాం. ఈ గ్రౌండ్ బౌండరీలు చాలా చిన్నవని తెలిసినప్పటికీ, స్ట్రెయిట్ షాట్లు ఆడేలా బంతులు వేసాం. డెత్ ఓవర్లలో మా బౌలర్లు తిరిగి పుంజుకున్నారు. మాకు లభించిన ఆరంభాన్ని బట్టి చూస్తే.. ఐర్లాండ్‌ను 140 పరుగులకు కట్టడి చేసి ఉంటే ఛేజ్ చేయడానికి సులువయ్యేది. ఫలితం ఎలా ఉన్నప్పటికీ.. ఇక్కడ ఆడటం ఒక గొప్ప అనుభవం. ఈ వాతావరణ పరిస్థితుల్లో ఆడే అవకాశం మాకు దక్కింది. పిచ్ ఎలా ఉందనే దానిపై ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. కెప్టెన్‌గా నాకైతే ఇది మంచి అనుభవమే. సుదీర్ఘ విరామం తర్వాత ఆడటం వల్ల కూడా మా జట్టు కాస్త తడబడింది. ఈ మ్యాచ్ ఫలితాన్ని వీలైనంత త్వరగా మర్చిపోయి.. తదుపరి మ్యాచ్ కోసం సిద్ధమవుతాం. అయితే ఈ ఓటమి నుంచి మేం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. తదుపరి మ్యాచ్‌లో సరికొత్త ఉత్సాహం,రెట్టింపు బలంతో బరిలోకి దిగుతాం.హర్షిత్ రాణా , శివమ్ దూబే అద్భుతంగా బౌలింగ్ చేశారు. పిచ్ నుంచి వారికి సహకారం లభించింది. శివం విషయానికి వస్తే.. అతను గతంలోనూ చాలా కీలకమైన ఓవర్లు వేశాడు. అందువల్ల నేను అతన్ని ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తాను. నేను దేశవాళీ క్రికెట్‌లోనూ అతనితో కలిసి ఆడాను కాబట్టి అతని బలాలు, బలహీనతలు నాకు బాగా తెలుసు. అలాగే హర్షిత్ రాణా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. గాయం నుంచి కోలుకుని వచ్చి.. ఈ స్థాయిలో రాణించడం చాలా గొప్ప విషయం.క్రికెట్‌లో ఈ విషయాన్ని అంత తేలికగా తీసుకోలేం. మైదానంలోకి అడుగుపెట్టగానే మ్యాచ్‌లు గెలవడం సాధ్యం కాదు. ఇక్కడ కష్టపడాలి, ఆ క్షణంలో ఆటపైనే దృష్టి పెట్టాలి. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా.. ఎప్పుడూ ప్రస్తుతంలోనే జీవించాలి. ప్రత్యర్థిని దెబ్బతీసే అవకాశం వచ్చినప్పుడు, దాన్ని ఖచ్చితంగా ఉపయోగించుకోవాలి. ఏ ఒక్క క్షణాన్ని లేదా పరిస్థితిని



కూడా ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. తదుపరి మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం.'అని అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ గెలుపుతో ఐర్లాండ్ చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై తొలి విజయాన్ని నమోదు చేసింది. గత 8 ప్రయత్నాల్లో దక్కని విజయం ఈ మ్యాచ్‌లో వరించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 182 పరుగులు చేసింది. అనంతరం భారత్ 18.5 ఓవర్లలో 148 పరుగులకు ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. అభిషేక్ శర్మ(20 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 49) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో మ్యాట్ హోల్డార్డ్(3/28), మాథ్యూ హంఫ్రేస్(3/38) మూడేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు.



# రెండో మ్యాచ్‌కు టీమిండియాలో 3 కీలక మార్పులు

తొలి టీ20 మ్యాచ్‌లో పసికూన ఐర్లాండ్ చేతిలో తగిలిన ఘోర పరాజయం తర్వాత భారత క్రికెట్ జట్టు యాజమాన్యం అప్రమత్తమైంది. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే రెండో మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి రావడంతో, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తుది జట్టులో మూడు కీలక మార్పులు చేయడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది.మొదటి పోరులో ప్రపంచ ఛాంపియన్ హోదాకు ఏమాత్రం తగని రీతిలో టీమిండియా ఓటమి పాలవ్వడం అభిమానులతో పాటు మాజీ ఆటగాళ్లను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బౌలింగ్ విభాగంలో క్రమశిక్షణ లోపించడం, బ్యాటింగ్‌లో చేతులెత్తేయడం జట్టు పతనానికి దారితీశాయి. ఈ నేపథ్యంలోనే తప్పులను సరిదిద్దుకుంటూ శనివారం జరగబోయే రెండో పోరు కోసం భారత్ సరికొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతోంది. ఇందులో భాగంగానే ఫామ్‌లో లేని ఆటగాళ్లను పక్కనబెట్టి, యువ రక్తాన్ని మైదానంలోకి దించాలని మేనేజ్‌మెంట్ గట్టి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.తొలి మ్యాచ్‌లో ఘోరంగా విఫలమై, ప్రపంచ రికార్డు స్థాయిలో పరుగులు సమర్పించుకున్న పేసర్ ప్రసిద్ధ్ కృష్ణపై వేటు పడటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# 2027 వరల్డ్ కప్‌కు రోహిత్ శర్మ వద్దు!

## మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

టీమ్ఇండియా వన్డే జట్టులో మార్పులు చేర్పులపై ఎప్పుడూ ఏదో ఒక కాంట్రవర్సీ నడుస్తూనే ఉంటుంది. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కోసం సెలక్టర్లు జట్టును ప్రకటించారు. ఈ జట్టులో సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మకు చోటు దక్కడంతో రాబోయే 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికలపై అప్పుడే ఒక టాక్ మొదలైంది. మరో ఏడాదిన్నరలో జరగనున్న ఈ మెగా టోర్నీ సమయానికి రోహిత్ ఫామ్ అలాగే ఫిట్‌నెస్ ఎలా ఉంటాయనే దానిపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. యశస్వీ జైస్వాల్ లాంటి యువ ఆటగాళ్లు గట్టి పోటీ ఇస్తున్న టైమ్‌లో రోహిత్‌ను కొనసాగిస్తారా లేదా అన్నది అసలు ప్రశ్న. ఇదే విషయంపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఒక స్పోర్ట్స్ ఛానెల్‌లో జరిగిన చర్చలో '2027 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ ఆడే ఛాన్స్ ఉందా' అని యాంకర్ అడిగిన ప్రశ్నకు మంజ్రేకర్ చాలా ఓపెన్‌గా సమాధానం ఇచ్చారు. తాను చెప్పే మాటలు వివాదాస్పదం అవుతాయని తనకు తెలుసని, కానీ తాను ఎవరి గురించీ పట్టించుకోనని ఆయన అన్నారు. మనం ఇప్పుడు 2026 మధ్యలో ఉన్నామని, కానీ ఆ వరల్డ్ కప్ 2027 చివర్లో జరుగుతుందని గుర్తుచేశారు. ఆ సమయానికి ఇండియన్ టీమ్ దగ్గర చాలా ఆప్షన్స్ ఉంటాయని విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌తో గట్టి పోటీ ఇస్తున్నాడని వివరించారు.జట్టును ఎంపిక చేసేటప్పుడు కేవలం



రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ లాంటి సీనియర్ల గురించే ఆలోచించడం కరెక్ట్ కాదని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. 'ఇండియన్ క్రికెట్ భవిష్యత్తుకు ఏది మంచిది' అనే కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో ఓపెనింగ్ చేయడం అనేది జట్టులో స్ఫూర్తినిచ్చే ప్రోగ్రామ్ లాగా చూడాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ గురించి మాత్రమే ఆలోచించడం సరైన పద్ధతి కాదని ఆయన చాలా క్లియర్‌గా చెప్పారు.వన్డే ఫార్మాట్‌లో ఓపెనింగ్ చేసే అవకాశాన్ని ఫామ్‌లో ఉన్న కుర్రాళ్లకు ఇవ్వాలని మంజ్రేకర్ అన్నారు. కనీసం మరో 5 నుంచి 10 ఏళ్ల పాటు కెరీర్ ఉన్న యువ ఆటగాళ్లను ఓపెనర్లుగా ఎంకరేజ్ చేస్తే జట్టుకు ఎంతో లాభం చేకూరుతుందని వివరించారు. ఈ లెక్కలన్నీ పరిగణనలోకి తీసుకుంటే 2027 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో తన ఛాయిస్ రోహిత్ శర్మ కానేకాదని మంజ్రేకర్ చాలా క్లారిటీగా తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే తాను ఈ మాటలు చెబుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంగ్లాండ్‌తో జరగనున్న ఈ వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఇప్పటికే జట్టును ప్రకటించింది. గాయం కారణంగా అఫ్గానిస్థాన్ సిరీస్‌కు దూరమైన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మళ్లీ జట్టులోకి వచ్చాడు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలతో పాటు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా జట్టులో చేరాడు. బుమ్రా నేతృత్వంలోని పేస్ విభాగంలో అర్ష్‌దీప్ సింగ్ ప్రసిద్ధ్ కృష్ణ హర్షిత్ రాణా గుర్నూర్ బ్రార్ లాంటి యువ బౌలర్లు ఉన్నారు. అలాగే స్పిన్ డిపార్ట్‌మెంట్‌ను కుల్దీప్ యాదవ్ అక్షర్ పటేల్ వాషింగ్టన్ సుందర్ చూసుకోనున్నారు. వికెట్ కీపర్లుగా కేఎల్ రాహుల్ ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. సెలక్టర్లు ప్రకటించిన ఈ వన్డే జట్టులో సీనియర్లు కుర్రాళ్ల కాంబినేషన్ చాలా బాగుందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ ప్రశంసించారు. సీనియర్ ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం రావడం కుర్రాళ్లకు ఎంతో కలిసి వస్తుందని ఆయన అన్నారు. రాబోయే జనరేషన్ ఆటగాళ్లు తమ టాలెంట్ నిరూపించుకోవడానికి ఈ ఇంగ్లాండ్ టూర్ ఒక అద్భుతమైన అవకాశం అని తెలిపారు. సీనియర్ ఆటగాళ్లతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం వల్ల యంగ్ ప్లేయర్లు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటారని గావస్కర్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ హ్యాట్రిక్ విజయాలు

టీజీ20 లీగ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఉప్పల్ వేదికగా శనివారం మెదక్ ఫాల్కన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఫలితంగా 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. 241 పరుగుల భారీ ఛేదనలో మెదక్ 20 ఓవర్లలో 194–9కు పరిమితమైంది. విక్రమ్ నాయక్ (75 పరుగులు) హాఫ్ సెంచరీ చేయగా, రవితేజ (31 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. హైదరాబాద్ బౌలర్లలో అజయ్ దేవ్ 4 వికెట్లతో ప్రత్యర్థిని శాసించాడు. ప్రణవ్ వర్మ 2, శ్రీనికేత్, నితిన్ నాయక్ చెరో 1 వికెట్ పడగొట్టారు. భారీ హాఫ్ సెంచరీతో చెలరేగిన హైదరాబాద్ బ్యాటర్ సాయి వికాస్ రెడ్డికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.భారీ ఛేదనలో మెదక్‌కు తొలి ఓవర్లోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ నమన్ అగర్వాల్ (0) ను అజయ్ దేవ్ ఔట్ చేశాడు. 6.2 ఓవర్ వద్ద ఇషాన్ శర్మను ప్రణవ్ వర్మ పెవిలియన్‌కు చేర్చాడు. కానీ మరోవైపు క్రీజులో కుదురుకున్న విక్రమ్ హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో మెదక్ గేమ్‌లోనే ఉంది. అయితే 12.1 ఓవర్ వద్ద విక్రమ్‌ను నితిన్ నాయక్‌ను ఔట్ చేశాడు. క్రీజు నుంచి బయటకు వచ్చి షాట్ ఆడిన విక్రమ్‌ను కీపర్ స్టంపౌట్ చేశాడు. ఆ తర్వాత కెప్టెన్ రవితేజ కాసేపు పోరాడాడు. అతడిని అజయ్ వెనక్కిపంపాడు. ప్రణవ్ వర్మ 16వ ఓవర్లో నౌమన్ అహ్మద్ (2)ను ఔట్ చేశాడు.17వ ఓవర్లో మరోసారి



అజయ్ హైదరాబాద్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీశాడు. తొలి బంతికి బన్ని జగన్ (1)ను ఔట్ చేయగా, మూడో బంతికి శృంజిత్ రెడ్డి (2)ని పెవిలియన్‌కు చేర్చాడు. ఇలా క్రీజులోకి వచ్చిన బ్యాటర్లను స్వల్ప వ్యవధిలోనే ఔట్ చేయడంతో మెదక్ కష్టాల్లో పడింది. ఒక దశలో ఆలౌట్ అవుతుందని అనిపించింది. కానీ ఎర్రం వరుణ్ (38 పరుగులు) మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అతడు 18వ ఓవర్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ బాదాడు. దీంతో ఆ ఓవర్లో మెదక్‌కు 23 పరుగులు వచ్చాయి. జోరుమీదున్న అతడిని తర్వాతి ఓవర్ రెండో బంతికి అజయ్ బోల్తా కొట్టించాడు. దీంతో మెదక్ తొమ్మిదో వికెట్ కోల్పోయింది. ఇక ఆఖరి ఓవర్లో నాలుగు పరుగులే వచ్చాయి. ఓవరాల్‌గా నాలుగు ఓవర్ల కోటాలో అజయ్ 20 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు.అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 240 పరుగులు చేసింది. ఓపెనర్లు సాయి వికాస్ రెడ్డి (93) భారీ ఇన్నింగ్స్‌తో రాణించగా, కెప్టెన్ అభిరథ్ రెడ్డి (59) మరోసారి హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. గణేశ్ గడుగు (22 పరుగులు, 7 బంతుల్లో) మెరిశాడు. మెదక్ బౌలర్లలో విక్రమ్ నాయక్, అబ్బాస్ చెరో 2, ఎర్రం వరుణ్, కార్తికేయ, రవితేజ, అశ్విన్ రామ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ విజయంతో టీజీ20 లీగ్ చరిత్రలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ రికార్డు సృష్టించింది. ఇప్పటిదాగా ఈ టోర్నీలో హైదరాబాద్ మూడు మ్యాచ్‌లు ఆడగా, మూడింట్లోనూ నెగ్గింది. మరే ఇతర జట్టు కూడా ఇప్పటిదాకా వరుసగా మూడు విజయాలు నమోదు చేయలేదు. ఇర ఈ విజయంతో పాయింట్ల పట్టికలో హైదరాబాద్ జట్టు అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ప్రస్తుతం 6 పాయింట్లతో హైదరాబాద్ టాప్‌లో ఉంది. మరోవైపు, ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడిన మెదక్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమి. ఆ జట్టు తొలి మ్యాచ్‌లో వరంగల్‌పై నెగ్గింది. ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రంగారెడ్డి, పాలమూరు, హైదరాబాద్ జట్లపై ఓడిపోయింది.



# సరికొత్త చరిత్ర సృష్టించిన కేప్ వెర్డే

2026 ఫిఫా ప్రపంచ కప్‌లో కేప్ వెర్డే సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్రూప్ హెచ్ నుంచి ఈ జట్టు నాకౌట్ దశకు అర్హత సాధించింది. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడిన కేప్ వెర్డే ఒక్క మ్యాచ్‌లోనూ ఓటమి లేకుండా అన్నీ డ్రా చేసుకుంది. ఫలితంగా మూడు పాయింట్లతో ఈ గ్రూప్ నుంచి నాకౌట్‌కు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఫిఫా ప్రపంచ కప్‌లో నాకౌట్ దశకు అర్హత సాధించిన అత్యంత చిన్న దేశంగా కేప్ వెర్డే రికార్డు కొట్టింది. ఈ దేశ జనాభా 5 నుంచి 5.50 లక్షల మధ్యే కావడం గమనార్హం! ఈ ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆడడం కేప్ వెర్డెకు ఇదే తొలిసారి కావడం విశేషం. ఫిఫాలో తొలిసారే ఆడుతున్న ఆ జట్టు అద్భుత ప్రదర్శన కనబరుస్తుంది. గ్రూప్ హెచ్ లో స్పెయిన్, ఉరుగ్వే, సౌది అరేబియా జట్లతో పాటు కేప్ వెర్డే ఉంది. ఇప్పటికే స్పెయిన్, ఉరుగ్వే లాంటి బలమైన జట్లను నిలువరించిన వెర్డే తాజాగా సౌది అరేబియాతో మ్యాచ్‌ను కూడా డ్రా చేసుకుంది. దీంతో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో మూడు డ్రాలతో పట్టికలో (3 పాయింట్లు) రెండో స్థానం సొంతం చేసుకుంది. అలాగే ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించకుండానే నాకౌట్‌కు చేరిన జట్టుగానూ కేప్ వెర్డే అరుదైన ఘనత సాధించింది. ఇలాంటి సందర్భాలు ఫిఫా చరిత్రలో చాలా అరుదుగా నమోదు అయ్యాయి. 1958లో వేల్స్, 1990లో ఐర్లాండ్, నెదర్లాండ్స్ అలాగే 1998లో చిలీ జట్లు 3 పాయింట్లతో నాకౌట్ దశకు చేరుకున్నాయి. ఇక 2010లోనూ ఇలాంటి సందర్భం జరిగినా, అప్పుడు న్యూజిలాండ్ నాకౌట్‌కు వెళ్లలేదు.



# రాకాలో లో రష్మిక

## నెగెటివ్ షేడ్‌లో ఉంటుందని ప్రచారం





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం.

ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని ప్రచారం సాగుతోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# మైత్రీ మూవీ మేకర్స్‌లో నవీన్ పోలిశెట్టి

ద



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న నవీన్.. తన కొత్త సినిమాను లైన్‌లోపెట్టాడు. అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, మరియు రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోందని వెల్లడించింది. అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించ నున్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఇరుముడి కట్టు పాట 29న విడుదల




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ డ్రామా 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'ఇరుముడి కట్టు' పాటను జూన్ 29వ తేదీన ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఈ ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, విష్ణుశర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో రవితేజ సరికొత్త డివోషనల్ లుక్‌లో కనిపించనున్నారు. ఒక తండ్రి, కూతురి మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్, అయ్యప్ప స్వామి మాల ధారణ ద్వారా ఒక వ్యక్తి జీవితంలో వచ్చే ఆధ్యాత్మిక మార్పుల చుట్టూ ఈ కథ తిరగనుంది. రవితేజ కెరీర్‌లోనే ఇదొక విభిన్నమైన చిత్రంగా నిలవబోతోంది.

# తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం

## నటుడు, దర్శకుడు భాగ్యరాజ్ హఠాన్మరణం




తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు కె.భాగ్యరాజ్ (73) కన్నుమూశారు. గుండెపోటుతో శనివారం ఉదయం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. తమిళ, తెలుగు భాషల్లో 75కు పైగా చిత్రాల్లో ఆయన నటించారు. 25 సినిమాలకు దర్శకత్వం వహించారు. అంతేకాదు.. సంగీత దర్శకుడిగా సింగర్‌గా కూడా ఆయన అలరించారు. చివరిగా ఆయన '35 చిన్న కథ కాదు', శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' చిత్రంలో సాధు పాత్రలో కనిపించారు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా వెల్లాంకోయిల్‌లో ఆయన జన్మించారు. 1981లో నటి ప్రవీణను వివాహం చేసుకున్నారు. కామెర్ల వ్యాధితో ఆమె 1983లో మరణించారు. ఆ తర్వాత 1984లో పూర్ణిమ జయరామ్‌ను పెళ్లాడారు. వీరిద్దరికీ ఇద్దరు సంతానం. కొడుకు శంతను భాగ్యరాజ్ హీరోగా చేస్తున్నారు. కూతురు శరణ్య 'పారిజాతం' వంటి కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద '16 వయదినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు) చిత్రానికి సహాయ దర్శకుడిగా కెరీర్ ప్రారంభించారు భాగ్యరాజ్. ఆ సినిమాలో ఒక చిన్న పాత్రలోనూ మెరిశారు. 1979లో 'సువరిల్లాద చిత్రంగళ్' సినిమాతో దర్శకుడిగా మారారు. ఆ తర్వాత హీరోగా, దర్శకుడిగా ఆయన చేసిన ప్రయోగాలన్నీ సక్సెస్ అయ్యాయి. 'అన్థా 7 నాట్కళ్' (రాధా కళ్యాణం), 'ముంధానై ముడిచ్చు' (మూడు ముళ్లు), 'దూరల్ నిన్ను పోచ్చు' వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. తమిళంలో ఆయన రూపొందించిన ఎన్నో కథలు తెలుగు, హిందీ భాషల్లోకి రీమేక్ అయ్యాయి. అమితాబ్ బచ్చన్ నటించిన 'ఆఖరి రాస్తా' చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే భాగ్యరాజ్ అందించడం విశేషం. భాగ్యరాజ్ కేవలం సినీ రంగానికే పరిమితం కాలేదు. ఆయన 'భాగ్యవారపత్రిక'కు సంపాదకుడిగా వ్యవహరించడమే కాకుండా పలు నవలలు కూడా రచించారు. కథా రచయితగా, దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దక్షిణ భారత సినీ పరిశ్రమలో ప్రత్యేక స్థానం సంపాదించారు. భాగ్యరాజను ఇండియన్ సినిమాలో 'కింగ్ ఆఫ్ స్క్రీన్ ప్లే' అని పిలుస్తుంటారు. భాగ్యరాజ్ మరణంతో తమిళ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు.

# ఇడుపు కాయితం మూటీ టైటిల్‌పై రచ్చ

## టైటిల్ మార్చేది లేదన్న బన్నీవాసు




ఒక సినిమా విడుదలైన తర్వాత అందులోని పాత్రలు, సన్నివేశాలు, సంభాషణలపై చర్చ.. వివాదాలకు దారి తీయడం ఇప్పటివరకూ చూశాం. ఇటీవల కాలంలో టైటిల్‌తోనే చర్చకు దారితీసిన మూవీ 'ఇడుపు కాయితం'. సోషల్ మీడియాలో పనిగట్టుకుని కొందరు పెట్టిన పోస్టులు వివాదానికి దారితీశాయి. సినిమా భాష, యాస, టైటిల్స్ విషయంలో రెండు వర్గాలుగా విడిపోయి.. ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలకు దిగారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాత బన్ని వాస్ స్పందించారు. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదని, కథను బట్టే టైటిల్ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వివాదం నేపథ్యంలో టైటిల్, కథను మార్చే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఏ సినిమాకైనా కథ, దాని నేపథ్యం బట్టే టైటిల్ ఉంటుంది. దీనిపై ఇక చర్చ అనవసరం. షూటింగ్ పూర్తయి విడుదలైన తర్వాత సినిమానే మాట్లాడుతుంది. ఆంధ్రా, తెలంగాణ ఎవరైనా సరే సినిమా నచ్చితేనే చూస్తారు. నచ్చకపోతే చూడరు. నేను చేయాల్సింది సినిమాను బాగా తీయడంపై దృష్టి పెట్టడమే. ప్రస్తుతం ఈ వివాదం వల్ల సినిమాకు కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవం. రేపు సినిమా బాగుంటే అన్నీ సర్దుకుంటాయి. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదు. నాకు పూర్తి నమ్మకం ఉంది. దర్శకుడు వచ్చిన ప్రాంతం, చూసిన వాస్తవ సంఘటనల నుంచి రాసుకున్న కథ ఇది అన్నారు. ప్రియదర్శి, నాగదుర్గ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి వంశీరెడ్డి దొండపాటి దర్శకుడు. ఇడుపు కాయితం అంటే విడాకుల పత్రం.. భార్యాభర్తలు విడిపోవడానికి పెద్దల సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పంద పత్రం. ఇప్పుడు దంపతులు విడిపోవాలనుకుంటే కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు. కానీ, కొద్ది కాలం కిందట కలిసి బతకలేమని నిర్ణయించుకున్న దంపతులు పెద్ద మనుషుల సమక్షంలో విడిపోవడానికి ఒక ఒప్పందం చేసుకునే వారు. దీన్నే ఇడుపు కాయితం అని పిలిచేవారు. ఇప్పటికీ తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇడుపు కాయితం రాసుకొని విడిపోతున్న జంటలున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పదాల్లో 'ఇడుపు కాయితం' ఒకటి. ప్రియదర్శి హీరోగా తెరకెక్కుతున్న కొత్త సినిమా టైటిల్‌గా ఈ పదాన్ని ప్రకటించిన తర్వాత దీనిపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. కొందరు ఈ పదానికి అర్థం ఏమిటని వెతుకుతుండగా, మరికొందరు దీనిపై సోషల్ మీడియాలో చర్చలు, వాదోపవాదాలు మొదలుపెట్టారు. దీంతో 'ఇడుపు కాయితం' అనే పదం ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది.

-----------

# టాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 'వందేమాతరం' తనయుడు





టాలీవుడ్‌లో వారసుల రాక కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతో మంది స్టార్లు, టెక్నీషియన్ల పిల్లలు ఇండస్ట్రీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో యువకుడు చేరాడు. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్ హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్నాడు.సుస్వర తరంగ్ హీరోగా వీరేష్ కోకా దర్శకత్వంలో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. సురవి విజన్స్ బ్యానర్‌పై పి. చక్రధర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు డాలీ క్లాప్ కొట్టగా, గంటా రవితేజ (టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు కుమారుడు) కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత నల్లమలుపు బుజ్జి చిత్రబృందానికి స్క్రిప్ట్ అందజేశారు. ఈ చిత్రంలో సుస్వర తరంగ్ సరసన దివ్యాని మొండల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రాఫర్‌గా, బిబిన్ అశోక్ సంగీత దర్శకుడిగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ నెల 29 నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. తండ్రిలాగే తనయుడు కూడా ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంటాడో లేదో చూడాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com